B9 NEWS
నిజం - మా ఇజం

మన.. ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం...



PUBLISHED FROM: Telangana & Andhrapradesh | సంపుటి : 01 | సంచిక : 256 | గురువారం | 08-10-2026 | ఎడిటర్ : పులిజ్వాల చంద్రకాంత్ | పేజీలు : 08 | వెల : 05/-



నా వీడియోలను మార్ఫింగ్ చేశారు

బీఆర్ఎస్‌పై భువనగిరి ఎంపీ చామల కిరణ్ ఫైర్

- తనపై బీఆర్ఎస్ నేతలు దుష్ప్రచారం చేస్తున్నారని చామల ఆరోపణ 2
- బీఆర్ఎస్ అక్రమాస్తులు బయటపెడుతున్నందుకే ఈ దాడి అని వ్యాఖ్య
- వీడియోలు మార్ఫింగ్ చేసిన వారిపై కేసులు పెడతానని హెచ్చరిక

మన ప్రజాపక్షం,హైదరాబాద్

తెలంగాణలో అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య మాటల యుద్ధం తీవ్రస్థాయికి చేరుకుంది. తాజాగా, తనపై బీఆర్ఎస్ నేతలు సోషల్ మీడియా వేదికగా ఉద్దేశపూర్వకంగా దుష్ప్రచారం చేస్తున్నారని భువనగిరి కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరులపై తాను వ్యతిరేకంగా మాట్లాడినట్లు తన వాయిస్‌ను, వీడియోలను ట్యాంపరింగ్ చేసి సర్క్యులేట్ చేస్తున్నారని ఆయన మండిపడ్డారు.ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన చామల... బీఆర్ఎస్ నేతల పదేళ్ల అక్రమాస్తులను తాను బయటపెడుతున్నందుకే ఇలాంటి నీచ రాజకీయాలకు పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. "బీఆర్ఎస్ నేతల అవినీతిని

పోరాటం ఆగదన్న రేవంత్ రెడ్డి..



- ఢిల్లీలో రాహుల్ గాంధీని అదుపులోకి తీసుకున్న పోలీసులు
- ఘటనను తీవ్రంగా ఖండించిన సీఎం రేవంత్ రెడ్డి
- రాహుల్‌ను కలిసేందుకు యత్నించిన రేవంత్‌ను అడ్డుకున్న పోలీసులు
- ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీనామా చేయాలని డిమాండ్
- ఈసీని అడ్డుపెట్టుకుని ఎన్నికల్లో గెలవాలని చూస్తున్నారని ఆరోపణ
- ఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సహా ఇతర విపక్ష

మన ప్రజాపక్షం,హైదరాబాద్

ఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సహా ఇతర విపక్ష నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకోవడంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ చర్యలను అప్రజాస్వామికమని ఆయన మండిపడ్డారు. కేంద్ర ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ తన పదవికి రాజీనామా చేసే వరకు తమ పోరాటం ఆగదని ఆయన



ఎన్నడూ ఊహించలేదు 2

- అందుకు దేశ ప్రజలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నా: ప్రధాని మోదీ
- ప్రభుత్వాధినేతగా 25 ఏళ్ల మైలురాయిని పూర్తి చేసుకున్న మోదీ
- ఈ స్థాయికి చేరుకుంటానని తాను ఎన్నడూ ఊహించలేదని వ్యాఖ్య
- ప్రజల నిరంతర ఆశీర్వాదంతోనే ఇది సాధ్యమైందంటూ దేశ ప్రజలకు కృతజ్ఞతలు
- దేశ ప్రజలే తనకు దైవ స్వరూపమని, వారి నమ్మకమే తన బలమన్న ప్రధాని
- 2001 అక్టోబర్ 7న గుజరాత్ సీఎంగా మొదలైన ఆయన ప్రస్థానం

మన ప్రజాపక్షం,ఢిల్లీ

ప్రభుత్వాధినేతగా తాను నిరంతరాయంగా 25 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు తనపై ఉంచిన నమ్మకమే తనకు అతిపెద్ద బాధ్యత అని, తనపై ఈ దేశంలోని ప్రతి పౌరుడికీ గొప్ప హక్కు ఉందని ఆయన అన్నారు. నేడు ఢిల్లీలో జరిగిన 'వికసిత్ భారత్ సంకల్ప్ సభ'లో పాల్గొన్న మోదీ, ఈ చారిత్రక మైలురాయి సందర్భంగా ప్రజలను ఉద్దేశించి

ఫ్రాన్స్‌ను ఇస్లాం తన అధీనంలోకి తీసుకోవాలనుకుంటోంది

ట్రంప్ సంచలన వ్యాఖ్యలు

- ఫ్రాన్స్ ఆందోళనలపై ట్రంప్ సంచలన వ్యాఖ్యలు
- ఫ్రాన్స్ ఆందోళనలకు అదుపుతప్పిన వలసలే కారణమన్న ట్రంప్
- ట్రంప్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన ఫ్రాన్స్

మన ప్రజాపక్షం,అమెరికా


2

ఫ్రాన్స్‌లో జరుగుతున్న భారీ విద్యార్థి ఆందోళనలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదాస్పదమయ్యాయి. ఈ నిరసనలకు అదుపుతప్పిన వలసలే కారణమని, ఇస్లాం

దసరా కానుక.. రెండు డీఏలు విడుదల

- ఉద్యోగులకు రెండు పెండింగ్ డీఏలు మంజూరు చేసిన తెలంగాణ ప్రభుత్వం
- మొత్తం 6.37 శాతం పెరగనున్న కరువు భత్యం 2
- అక్టోబర్ జీతంతో కలిపి పెరిగిన డీఏ చెల్లింపు
- ప్రభుత్వంపై ఏటా రూ. 2,500 కోట్ల అదనపు భారం



మన ప్రజాపక్షం,హైదరాబాద్

దసరా పండుగ ముందు తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు రాష్ట్ర ప్రభుత్వం తీపికబురు అందించింది. పెండింగ్‌లో ఉన్న రెండు విడతల కరవు భత్యాన్ని (డీఏ) మంజూరు చేస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 1వ

ఆ ప్రచారంలో నిజం లేదన్న తెలంగాణ ప్రభుత్వం

- మహిళలకు రూ.2500 నెలవారీ సాయం అంటూ జరుగుతున్న ప్రచారం
- ఇది పూర్తిగా అసత్యమని కొట్టిపారేసిన తెలంగాణ ప్రభుత్వం 2
- సీఎం రేవంత్ రెడ్డి పేరుతో ఏఐ టూల్స్‌తో డీప్‌ఫేక్ వీడియో సృష్టి
- సోషల్ మీడియా వదంతులను నమ్మవద్దని ప్రజలకు ప్రభుత్వ సూచన

ఎంపీలను కొడతారా? ఇక్కడి నుంచి కదిలేదే లేదు


2

- నేలపై పడుకొని ప్రియాంక గాంధీ నిరసన
- జంతర్ మంతర్‌వైపు వెళ్తున్న ఇండియా
- కూటమి ఎంపీలను అడ్డుకున్న ఢిల్లీ పోలీసులు
- నేలపై పడుకొని నిరసన తెలిపిన ప్రియాంక గాంధీ
- పోలీసులు తనను గాయపరిచి కింద పడేశారని ఆగ్రహం!

త్వరలో బీజేపీలో కీలక పదవి అంటూ ప్రచారం..

బండి సంజయ్ నోట ఆసక్తికర మాటలు!

- బీజేపీ తనకు ఎన్నో అవకాశాలు ఇచ్చిందన్న కేంద్ర మంత్రి
- ఏ బాధ్యత అప్పగించినా శిరసావహిస్తానని వ్యాఖ్య
- పదవుల కోసం పాకులాడే వ్యక్తి కాదని వెల్లడి
- కేసీఆర్ భూ వివాదాలపై కాంగ్రెస్ ప్రభుత్వానికి డ్రామాలని విమర్శ
- 'ఓట్ చోరీ, సీట్ చోరీ' పేటెంట్ కాంగ్రెస్‌కే ఉందని ఆరోపణ


2

మన ప్రజాపక్షం,హైదరాబాద్

కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌కు త్వరలో తెలంగాణ బీజేపీలో కీలక బాధ్యతలు అప్పగించనున్నారనే ప్రచారం జరుగుతున్న వేళ ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. బీజేపీ తనకు

యాదాద్రి ప్లాంట్‌పై హరీశ్‌కు భట్టి సవాల్..

రూ.40,000 కోట్ల భారం ఎవరిదని ప్రశ్న!


2

- బొగ్గు లింకేజీ లేకుండానే ప్లాంట్ కట్టి ప్రజలపై రూ.40,000 కోట్ల భారం మోపారని భట్టి ఆరోపణ
- గరిష్ఠ డిమాండ్ ఉన్నా రాష్ట్రంలో కరెంట్ కోతలు లేవని వెల్లడి
- జెన్‌కో, ట్రాన్స్‌కోల ప్రైవేటీకరణ వార్తలను ఖండించిన డిప్యూటీ సీఎం

మన ప్రజాపక్షం,హైదరాబాద్

తెలంగాణ ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై, మాజీ మంత్రి హరీశ్‌రావుపై విమర్శలు గుప్పించారు. బొగ్గు సరఫరాకు సరైన

All are Continues Second Page

ఎన్నడూ ఊహించలేదు

మొదటి పేజీ తరువాయి

ప్రసంగించారు.ఈ కార్యక్రమానికి హాజరైన ప్రధాని మోదీకి ప్రజలు ఘన స్వాగతం పలికారు. పూలు చల్లుతూ, బీజేపీ జెండాలు ఊపుతూ 'భారత్ మాతా కీ జై', 'స్వాగత్ హై భాయ్ స్వాగత్ హై, మోదీజీ కా స్వాగత్ హై' అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. చాలామంది ఈ దృశ్యాలను తమ ఫోన్లలో బంధించేందుకు ఉత్సాహం చూపారు.ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. "2001 అక్టోబర్ 7న గుజరాత్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసినప్పుడు, ఎప్పటికైనా ఈ మైలురాయిని చేరుకుంటానని అస్సలు ఊహించలేదు. ఇది ప్రజల నిరంతర ఆశీర్వాదానికి నిదర్శనం. ప్రజాస్వామ్యంపై అపారమైన విశ్వాసం ఉన్న భారతీయ జనతా పార్టీ, ఎన్డీఏ, ఇతర రాజకీయ సహచరులందరికీ నా కృతజ్ఞతలు. దేశ ప్రజలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను. అసెంబ్లీ లేదా లోక్‌సభ ఎన్నికలు ఏవైనా, గత 25 ఏళ్లుగా ప్రజలు నన్ను తమ సేవకుడిగా ఎంచుకున్నారు" అని తెలిపారు."నాకు ప్రజలే దైవ స్వరూపం. లక్షలాది మంది దేశప్రజల నమ్మకం, కార్యకర్తల కష్టమే నాకు ఎప్పటికీ అతిపెద్ద బలం. ఈ దేశం నాకు ఎంతో ఇచ్చింది. అందుకే దేశం పట్ల నా బాధ్యత కూడా అతిపెద్దది. నాపై ఈ దేశంలోని ప్రతి పౌరుడికీ గొప్ప హక్కు ఉందని నేను మనస్ఫూర్తిగా నమ్ముతున్నాను" అని మోదీ భావోద్వేగంగా ప్రసంగించారు.ఈ 25 ఏళ్ల ప్రస్థానం పూర్తయిన సందర్భంగా ఈరోజు ఉదయం ఢిల్లీలోని సరోజినీ నగర్‌లో ఉన్న శ్రీ వినాయక మందిరాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేసినట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా ఉన్న తన కుటుంబ సభ్యుల (ప్రజల) సంతోషం, శ్రేయస్సు, ఆరోగ్యం కోసం ప్రార్థించినట్లు ఆయన వివరించారు. 2001 అక్టోబర్ 7న కేశూభాయ్ పటేల్ స్థానంలో నరేంద్ర మోదీ గుజరాత్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. వినాశకరమైన భూజ్ భూకంపం అనంతర పరిణామాలు, రాజకీయ, పరిపాలనాపరమైన సవాళ్లతో రాష్ట్రం సతమతమవుతున్న క్లిష్ట సమయంలో ఆయన ఆ పదవిని అలంకరించారు. 2014 వరకు ముఖ్యమంత్రిగా కొనసాగి, ఆ తర్వాత జాతీయ రాజకీయాల్లోకి ప్రవేశించి మూడుసార్లు ప్రధానమంత్రిగా ఎన్నికయ్యారు. ప్రధానమంత్రిగా మోదీ హయాంలో అంతర్జాతీయంగా భారత్‌కు గుర్తింపు గణనీయంగా పెరిగింది. ప్రభుత్వం దౌత్యపరమైన సంబంధాలను బలోపేతం చేయడం, ప్రపంచంలోని ప్రధాన దేశాలతో స్నేహపూర్వక సంబంధాలను కొనసాగించడం, 'గ్లోబల్ సౌత్' దేశాలకు భారత్‌ను కీలక గొంతుకగా నిలబెట్టడంలో ప్రత్యేక చొరవ తీసుకుంది.

త్వరలో బీజేపీలో కీలక పదవి అంటూ ప్రచారం..

మొదటి పేజీ తరువాయి

ఎన్నో పదవులు, అవకాశాలు ఇచ్చిందని చెప్పారు. తాను పదవుల కోసం పాకులాడే వ్యక్తిని కాదన్నారు. పార్టీ ఏ బాధ్యత అప్పగించినా శిరసావహిస్తానని, కార్యకర్తగా పార్టీ కోసం పనిచేస్తానని స్పష్టం చేశారు.ప్రధాని నరేంద్ర మోదీ 25 ఏళ్ల ప్రజా సేవను పురస్కరించుకుని బీజేపీ కరీంనగర్ జిల్లా ఆధ్వర్యంలో 'సేవా జ్యోతి' ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన బండి సంజయ్.. కేసీఆర్ భూ వివాదాలపై కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పడం అంతా డ్రామానేనని విమర్శించారు. బీఆర్ఎస్ అవినీతిపై చర్యలు తీసుకునే దమ్ము కాంగ్రెస్‌కు లేదన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలపై పోరాడే సత్తా బీఆర్ఎస్‌కు లేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య చీకటి ఒప్పందాలు ఉన్నాయని ఆరోపించారు.ఎన్నికల సంఘంపై కాంగ్రెస్ సహా విపక్షాలు చేస్తున్న విమర్శలపై బండి సంజయ్ తీవ్రంగా స్పందించారు. 'ఓట్ చోరీ, సీట్ చోరీ' పేటెంట్ కాంగ్రెస్‌కే ఉందని ఆరోపించారు. 1946లో కాంగ్రెస్ పీసీసీలన్నీ సర్దార్ పటేల్ ప్రధాని కావాలని ప్రతిపాదించినా.. నెహ్రూను ప్రధాని చేశారని విమర్శించారు. దేశంలో బోగస్ ఓట్లు ఉన్నాయని కాంగ్రెస్సే చెప్పిందని, ఇప్పుడు వాటిని తొలగిస్తుంటే ఎందుకు అభ్యంతరం చెబుతోందని ప్రశ్నించారు.ప్రధాని మోదీకి ఓటు, సీటు చోరీ చేయాల్సిన అవసరం లేదన్నారు. కుటుంబం, బినామీ ఆస్తులు, వారసత్వ రాజకీయాలు ఆయనకు అవసరం లేదని చెప్పారు. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యంగా మోదీ పనిచేస్తున్నారని పేర్కొన్నారు.కాంగ్రెస్ సహా కొన్ని పార్టీలు చెప్పే మాటలు నమ్మి యువత మోసపోవద్దని బండి సంజయ్ సూచించారు. 2014కు ముందు, ఇప్పటి భారత్‌ను పోల్చి చూడాలని కోరారు. ఎన్నికల సంఘం రాజ్యాంగబద్ధ సంస్థ అని, అది బీజేపీ జేబు సంస్థ కాదన్నారు. రాజ్యాంగ సంస్థను బదనాం చేయడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని హెచ్చరించారు.ఎన్నికల సంఘాన్ని కలవాలంటే అపాయింట్‌మెంట్ తీసుకోవాలని రాహుల్ గాంధీకి సూచించారు. వందల మందితో వెళ్లి దాడి చేస్తే పోలీసులు అడ్డుకోక ఏం చేస్తారని ప్రశ్నించారు. అర్హులందరికీ ఓటు హక్కు కల్పించడంతో పాటు అనర్హుల పేర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించడమే ఎస్ఐఆర్ లక్ష్యమన్నారు.తెలంగాణలో అక్రమ చొరబాటుదారుల ఓట్లపై కూడా బండి సంజయ్ ఆరోపణలు చేశారు. మహేశ్వరం నియోజకవర్గంలోనే 30 వేలకు పైగా రోహింగ్యాల ఓట్లు ఉన్నాయని అన్నారు.

నా వీడియోలను మార్ఫింగ్ చేశారు

మొదటి పేజీ తరువాయి

ప్రశ్నిస్తున్నందుకే నాపై కక్షగట్టి మార్ఫింగ్ వీడియోలతో దాడి చేస్తున్నారు. ఈ కుట్రల వెనుక ఉన్న వారిపై కచ్చితంగా కేసులు పెడతాను" అని ఆయన హెచ్చరించారు.ఈ ఘటనపై టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చనగాని దయాకర్ కూడా స్పందించారు. ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డిపై మార్ఫింగ్ వీడియోలు సృష్టించిన వారిని వెంటనే అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అయితే ఈ ఆరోపణలపై బీఆర్ఎస్ పార్టీ నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక స్పందన రాలేదు. తెలంగాణ రాజకీయాల్లో మార్ఫింగ్ వీడియోల వివాదం మరోసారి చర్చనీయాంశంగా మారింది.

ఫ్రాన్స్‌ను ఇస్లాం తన అధీనంలోకి తీసుకోవాలనుకుంటోంది

మొదటి పేజీ తరువాయి

దేశాన్ని (ఫ్రాన్స్) తన అధీనంలోకి తీసుకునే ప్రయత్నమే ఇదని ఆయన ఆరోపించారు. తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్' వేదికగా ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. ట్రంప్ వ్యాఖ్యలను ఫ్రాన్స్ ప్రభుత్వం తీవ్రంగా ఖండించింది."ఫ్రాన్స్‌లో జరుగుతున్నది అదుపులేని సామూహిక వలసల ఫలితమే తప్ప మరొకటి కాదు. ఇది పాఠశాలల గురించి కాదు, ఒకప్పుడు గొప్ప దేశంగా ఉన్న ఫ్రాన్స్‌ను ఇస్లాం స్వాధీనం చేసుకోవాలనుకుంటోంది" అని ట్రంప్ తన పోస్టులో పేర్కొన్నారు. అయితే, ఫ్రాన్స్‌లో జరుగుతున్న నిరసనలకు, ట్రంప్ ఆరోపణలకు ఎలాంటి సంబంధం లేదని మరోవైపు స్పష్టమవుతోంది. విద్యావ్యవస్థలో నెలకొన్న లోపాలు, నిధుల కొరత, శిథిలావస్థకు చేరిన పాఠశాల భవనాలు, ఉపాధ్యాయుల కొరత వంటి సమస్యలపై విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు గత సెప్టెంబర్ నుంచి ఆందోళనలు చేస్తున్నారు. ఈ నిరసనల డిమాండ్లలో వలసలు లేదా మతపరమైన అంశాలు ఎక్కడా లేవు.ట్రంప్ వ్యాఖ్యలపై ఫ్రాన్స్ విదేశాంగ మంత్రి జీన్-నోయెల్ బారో ఘాటుగా స్పందించారు. "మన కథను మనమే రాసుకోకపోతే, ఇతరులు మన కోసం రాస్తారు" అని ఆయన వ్యాఖ్యానించారు. దేశంలో జరుగుతున్న పరిణామాలను ఇతరులు తమకు అనుకూలంగా అన్వయించుకోవడానికి అనుమతించవద్దని హెచ్చరించారు.జరిగిన నిరసనల్లో దేశవ్యాప్తంగా 2.5 లక్షల మంది పాల్గొన్నారని ప్రభుత్వ వర్గాలు చెప్పగా, 4.5 లక్షల మంది పాల్గొన్నారని నిర్వాహకులు తెలిపారు. ఆందోళనలు హింసాత్మకంగా మారడంతో ఇప్పటివరకు 6,100 మందికి పైగా అరెస్ట్ అయ్యారు. పరిస్థితి తీవ్రత దృష్ట్యా ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ మంత్రులతో అత్యవసర సమావేశం నిర్వహించారు.

ఎంపీలను కొడతారా? ఇక్కడి నుంచి కదిలేదే లేదు

మొదటి పేజీ తరువాయి

భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ (జజుజ) జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా దిల్లీలో ఇండియా కూటమి ఎంపీలు చేపట్టిన ఆందోళన ఉద్రిక్తంగా మారింది. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ꟻ×=) ప్రక్రియలో తీవ్ర అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ జంతర్ మంతర్‌కు ర్యాలీగా వెళ్తున్న ప్రతిపక్ష పార్టీల ఎంపీలను దిల్లీ పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలోనే పలువురు ఎంపీలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇదే సమయంలో పోలీసులు తమను ముందుకు వెళ్లకుండా అడ్డుకోవడంతో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా రోడ్డు మీదే నేలపై పడుకొని నిరసన వ్యక్తం చేశారు. తనను అక్కడి నుంచి లేపేందుకు ప్రయత్నించగా, మహిళా పోలీసులు తనపై దాడి చేశారని, తన శరీరమంతా గోళ్లతో గాయపరిచారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈసీని కలవాలని వెళ్తుంటే ఎంపీలను కొడతారా? అని ప్రశ్నించారు. 'నేను ఇక్కడి నుంచి కదిలేది లేదు. కేవలం ఎన్నికల సంఘాన్ని కలవాలనుకున్న ఎంపీలతో వారు ప్రవర్తించే తీరు ఇదేనా? ఈ విధంగా ఎంపీలను కొడతారా? మహిళా పోలీసులు నన్ను గోళ్లతో గాయపరిచి కిందికి తోసేశారు. వారి బలగాలను వెనక్కి పిలవమనండి' అని ప్రియాంక గాంధీ వాద్రా ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం పోలీసులు జంతర్ మంతర్ సమీపంలోని ఆందోళన స్థలం నుంచి ప్రియాంక గాంధీని బలవంతంగా తరలించారు.

రాహుల్ సహా పలువురు ఎంపీలు అదుపులోకి

మరోవైపు లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాహుల్ గాంధీ సహా పలువురు ఎంపీలను కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సుమారు రెండు గంటల పాటు అదుపులో ఉంచుకుని ఆ తర్వాత విడుదల చేశారు. జంతర్ మంతర్‌కు చేరుకునే క్రమంలో భద్రతా బలగాలు భారీగా మోహరించాయి. ఎంపీలు ప్రయాణిస్తున్న బస్సులను కూడా నిరసన ప్రదేశానికి కొంత దూరంలోనే నిలిపివేశారు. ఈ క్రమంలోనే కొందరు కాంగ్రెస్ ఎంపీలు బస్సులపైకి ఎక్కి నినాదాలు చేశారు.



దసరా కానుక..
రెండు డీఏలు విడుదల

మొదటి పేజీ తరువాయి

తేదీన జరిగిన మంత్రిమండలి సమావేశంలో తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా ప్రభుత్వం ఈ ఉత్తర్వులను వెలువరించింది.ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం, 2024 జనవరి 1 నుంచి డీఏ 33.67 శాతం నుంచి 37.31 శాతానికి, 2024 జులై 1 నుంచి 40.04 శాతానికి పెరగనుంది. దీంతో ఉద్యోగుల డీఏ మొత్తం 6.37 శాతం పెరిగినట్లయింది. పెరిగిన డీఏను అక్టోబరు నెల వేతనంతో కలిపి చెల్లించనున్నారు. అంటే నవంబరు 1వ తేదీన ఈ మొత్తం ఉద్యోగుల ఖాతాల్లో జమ కానుంది.2024 జనవరి నుంచి 2026 సెప్టెంబర్ వరకు పేరుకుపోయిన బకాయిలను జనరల్ ప్రావిడెంట్ ఫండ్ (జీపీఎఫ్) ఖాతాల్లో జమ చేస్తారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్) పరిధిలోకి వచ్చే వారికి ఈ బకాయిలను విడతల వారీగా చెల్లించనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది.ఈ నిర్ణయం వల్ల ప్రభుత్వ ఖజానాపై ఏటా సుమారు రూ. 2,500 కోట్ల అదనపు భారం పడనుందని అంచనా. కేవలం బకాయిల చెల్లింపు కోసమే దాదాపు రూ. 6,174 కోట్లు అవసరమవుతాయి. తాజా పెంపుతో రాష్ట్రంలోని సుమారు 7 లక్షల మంది ఉద్యోగులు, పెన్షనర్లు, ఇతర అర్హత కలిగిన సిబ్బంది లబ్ధి పొందనున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు, ఆర్థిక భారం ఉన్నప్పటికీ ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇప్పటికే వెల్లడించారు.

యాదాద్రి ప్లాంట్‌పై
హరీశ్‌కు భట్టి సవాల్..

మొదటి పేజీ తరువాయి

ఏర్పాట్లు చేయకుండానే ప్లాంట్‌ను నిర్మించి రాష్ట్ర ప్రజలపై రూ.40,000 కోట్ల భారం మోపారని ఆరోపించారు. ఈ తప్పిదాలకు ఎవరు బాధ్యత వహించాలని ఆయన సూటిగా ప్రశ్నించారు.ఎల్ నినో ప్రభావం వల్ల రాష్ట్రంలో విద్యుత్ గరిష్ఠ డిమాండ్ 19,892 మెగావాట్లకు చేరిందని తెలిపారు. ఇంతటి డిమాండ్ ఉన్నప్పటికీ, ప్రభుత్వం ఎలాంటి కోతలు లేకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేస్తోందని స్పష్టం చేశారు. వాస్తవాలు ఇలా ఉంటే, ప్రభుత్వాన్ని అభినందించాల్సింది పోయి అసత్యాలు ప్రచారం చేయడం సరికాదన్నారు. పదేళ్లు మంత్రిగా పనిచేసిన హరీశ్‌రావు ఇలా బాధ్యతారాహిత్యంగా మాట్లాడటం తగదని హితవు పలికారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణి నుంచి బొగ్గు లింకేజీ ఇస్తామని హామీ ఇచ్చి యాదాద్రి ప్లాంట్‌ను ప్రారంభించిందని, కానీ ప్లాంట్‌కు అవసరమైన జీ9 గ్రేడ్ బొగ్గు సింగరేణిలో అందుబాటులో లేదని భట్టి గుర్తుచేశారు. సింగరేణి నుంచి 7 మిలియన్ టన్నులు, మిగిలింది దిగుమతి చేసుకుంటామని ఒప్పందాలు చేసుకున్నా, బీఆర్ఎస్ హయాంలో వాటిని నెరవేర్చలేదని విమర్శించారు. బొగ్గు అనుసంధానం లేకుండానే ప్లాంట్‌ను నిర్మించారా లేదా అనే దానిపై హరీశ్‌రావు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బొగ్గు సరఫరాకు ఏర్పాట్లు చేసి మూడు యూనిట్లను ప్రారంభించిందని భట్టి వివరించారు.జెన్‌కో, ట్రాన్స్‌కోలను ప్రైవేటీకరిస్తారంటూ వస్తున్న వార్తలను ఆయన కొట్టిపారేశారు. కేవలం రాజకీయ లబ్ధి కోసమే ప్రతిపక్షాలు విద్యుత్ అంశంపై రాద్ధాంతం చేస్తున్నాయని, తమ ప్రభుత్వానికి ప్రజా ప్రయోజనాలే ముఖ్యమని ఆయన స్పష్టం చేశారు.

పోరాటం ఆగదన్నరేవంత్ రెడ్డి..

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా స్పష్టం చేశారు.బుధవారం ఢిల్లీలో నిర్వహించిన నిరసన ప్రదర్శనలో రాహుల్ గాంధీని నిర్బంధించిన అనంతరం, ఆయనను పరామర్శించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేరళ ముఖ్యమంత్రి వీడీ సతీశన్‌తో కలిసి పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు. అయితే, వారిని పోలీసులు లోపలికి వెళ్లకుండా అడ్డుకోవడంతో పోలీసుల తీరుపై రేవంత్ రెడ్డి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. శాంతియుతంగా నిరసన తెలిపే ప్రాథమిక హక్కును కాలరాస్తూ కేంద్ర ప్రభుత్వం నియంతృత్వ ధోరణితో వ్యవహరిస్తోందని ఆయన విమర్శించారు.ఎన్నికల కమిషన్ (ఈసీ) ఎస్సీ, ఎస్టీ, ఆదివాసీ, మైనారిటీ వర్గాల ఓటు హక్కును లక్ష్యంగా చేసుకుని వివక్షా పూరితంగా వ్యవహరిస్తోందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. "గతంలో ఈడీ, సీబీఐ వంటి దర్యాప్తు సంస్థలను అడ్డం పెట్టుకుని ఎన్నికల్లో లబ్ధి పొందిన వారు, ఇప్పుడు ఏకంగా ఎన్నికల కమిషన్‌నే పావుగా వాడుకుంటున్నారు" అని ఆయన ధ్వజమెత్తారు.అక్రమ అరెస్టులు, పోలీసుల నిర్బంధాలకు విపక్షాలు భయపడవని రేవంత్ రెడ్డి తేల్చిచెప్పారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని, పౌరుల ఓటు హక్కును కాపాడేందుకు రాహుల్ గాంధీ నాయకత్వంలో తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందని ఆయన పునరుద్ఘాటించారు.

ఆ ప్రచారంలో నిజం లేదన్న
తెలంగాణ ప్రభుత్వం

మొదటి పేజీ తరువాయి

తెలంగాణలో మహిళలకు ప్రతినెలా రూ. 2,500 ఆర్థిక సాయంతో పాటు, కల్యాణలక్ష్మి పథకం కింద రెండు తులాల బంగారం ఇస్తారంటూ సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారమవుతున్న వార్తలను రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా ఖండించింది. ఇదంతా పూర్తిగా అసత్య ప్రచారమని, ఇందులో ఎలాంటి వాస్తవం లేదని బుధవారం స్పష్టం చేసింది.బతుకమ్మ పండుగ నుంచి ఈ పథకం అమల్లోకి వస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించినట్లుగా ఒక మార్ఫింగ్ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అయితే, ఇది ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) టూల్స్ ఉపయోగించి సృష్టించిన నకిలీ వీడియో అని ప్రభుత్వ ఫ్యాక్ట్-చెక్ విభాగం వెల్లడించింది. సీఎం రేవంత్ రెడ్డి చిత్రానికి డీప్‌ఫేక్ ఆడియోను జోడించి ఈ వీడియోను రూపొందించారని, ఈ ప్రచారంలో ఎలాంటి నిజం లేదని తేల్చిచెప్పింది.ఈ నేపథ్యంలో, ప్రజలు ఇలాంటి నిరాధారమైన, తప్పుడు సమాచారాన్ని నమ్మవద్దని అధికారులు విజ్ఞప్తి చేశారు. కేవలం ప్రభుత్వం అధికారికంగా విడుదల చేసే సమాచారాన్ని మాత్రమే ప్రామాణికంగా తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా, సోషల్ మీడియాలో ధ్రువీకరణ లేకుండా వచ్చే వార్తల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.రాష్ట్రంలో మహిళల కోసం కల్యాణలక్ష్మి వంటి సంక్షేమ పథకాలు ఇప్పటికే అమలవుతున్నాయి. అయితే, వైరల్ వీడియోలో పేర్కొన్నట్లుగా ప్రతినెలా రూ. 2,500 సాయం, రెండు తులాల బంగారం వంటి హామీలపై ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదని స్పష్టమవుతోంది. సాంకేతికతను దుర్వినియోగం చేస్తూ కొందరు సృష్టిస్తున్న ఇలాంటి నకిలీ వార్తల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ప్రభుత్వ వర్గాలు పునరుద్ఘాటించాయి.





జటప్రోలులో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనుల పరిశీలన

కొల్లాపూర్,మన ప్రజాపక్షం:
కొల్లాపూర్ నియోజకవర్గంలోని జటప్రోలులో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులను పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు.పాఠశాల భవన నిర్మాణం, చేపడుతున్న పనుల వివరాలు, ఇప్పటివరకు పూర్తయిన పనులు, తదుపరి చేపట్టాల్సిన పనులపై అధికారులతో మంత్రి చర్చించారు. నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.అనంతరం మంత్రి జూపల్లి కృష్ణారావు అక్కడ కాసేపు క్రికెట్ ఆడుతూ సందడి చేశారు. క్రీడాకారులతో మమేకమై క్రీడల ప్రాధాన్యాన్ని చాటారు. విద్యతో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు.





ఈవీఎం గోదాంను పరిశీలించిన జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్

నాగర్ కర్నూల్,మన ప్రజాపక్షం:
జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ బుధవారం గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల అధికారులతో కలిసి ఈవీఎం గోదాంను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ గోదాం సీల్‌ను పరిశీలించి, అక్కడి భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. గోదాం వద్ద భద్రతా సిబ్బంది నిరంతరం పటిష్ట నిఘా కొనసాగించాలని సూచించారు. గోదాం నిర్వహణకు సంబంధించిన పలు అంశాలపై అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈవీఎంల భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలని, నిబంధనలను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు.కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకులు రవికుమార్‌తో పాటు గుర్తింపు పొందిన కాంగ్రెస్, బీఆర్ఎస్, టీడీపీ, వైఎస్సార్ కాంగ్రెస్, బీఎస్పీ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎండి హబీబ్, విష్ణు, రామకృష్ణ, మొహమ్మద్ హుస్సేన్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



ఓటు చోరీ ఆరోపణలపై కాంగ్రెస్ భారీ బైక్ ర్యాలీ

"ఓట్ బచావో-దేశ్ బచావో.. మోదీ హటావో-దేశ్ బచావో" నినాదాలతో నిరసన

అచ్చంపేట,మన ప్రజాపక్షం:
ఓటు చోరీ ఆరోపణలను నిరసిస్తూ నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలో జిల్లా డీసీసీ, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. "ఓట్ బచావో--దేశ్ బచావో.. మోదీ హటావో--దేశ్ బచావో" నినాదాలతో కాంగ్రెస్ శ్రేణులు పట్టణంలో ర్యాలీ నిర్వహించి అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఓటు హక్కు ప్రతి పౌరుడి రాజ్యాంగబద్ధమైన హక్కు అని, ఓటు హక్కును కాపాడుకోవడం ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగమని అన్నారు. ఎన్నికల వ్యవస్థపై ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలకు కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం స్పష్టమైన సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ వ్యవహారశైలిపై కూడా వారు విమర్శలు చేశారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, ఓటర్ల హక్కుల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని కోరారు.బీజేపీ, ఆర్ఎస్ఎస్‌పై కాంగ్రెస్ నాయకులు చేసిన ఆరోపణలను ప్రజల దృష్టికి తీసుకెళ్లేందుకే ఈ నిరసన చేపట్టినట్లు తెలిపారు. ఓటు హక్కు పరిరక్షణ కోసం తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు వినోద్, జిల్లా ఇన్‌చార్జ్ లక్ష్మీ, నియోజకవర్గ అధ్యక్షులు క్యామ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

గొర్రెల పెంపకం యూనిట్, పెట్రోల్ బంక్,వేరు సెనుగ గానుగ నూనె ఉత్పత్తి కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్

నాగర్ కర్నూల్,మన ప్రజాపక్షం:నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రానికి సమీపంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నాగర్‌కర్నూల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన, పెట్రోల్ బంక్, గొర్రెల పెంపకం యూనిట్, వేరు సెనుగ గానుగ నూనె ఉత్పత్తి కేంద్రాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా గొర్రెల పెంపకం యూనిట్,లోని గొర్రెల ఆరోగ్య పరిస్థితి, వయస్సు, పెంపక విధానం, దాణా, సంరక్షణ చర్యలపై అధికారులను జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్, వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే గొర్రెల సంఖ్య, కొనుగోలు చేసిన ప్రదేశం, గొర్రె పిల్లలను చిన్న వయస్సు నుంచే పెంపకం కేంద్రానికి తీసుకువచ్చి, వాటి పెరుగుదల కోసం చేపడుతున్న విధానంపై కలెక్టర్ ఆరా తీశారు. గొర్రె పిల్లల సంరక్షణ, మేత, దాణా, ఆరోగ్య పరిరక్షణ, బరువు పెరుగుదలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించే విధానంపై, పూర్తి ఎదుగుదలకు పట్టే కాలం, వ్యాధుల నివారణ చర్యలు, మార్కెట్ లాభాలు, నిర్వాహకులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ప్రస్తుతం షెడ్డులో సుమారు 5--6 నెలల వయస్సు గల గొర్రె పిల్లలు ఉన్నాయని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. మరో 1--2 నెలల్లో అవి 28--30 కిలోల బరువుకు చేరుకునే అవకాశం ఉందని, అనంతరం మార్కెట్ అవసరాలకు అనుగుణంగా విక్రయానికి సిద్ధం చేస్తామని, గొర్రెలకు అవసరమైన దాణాను తయారు చేస్తున్నట్లు అధికారులు వివరించారు. దాణా నాణ్యత, పరిమాణంతో పాటు గొర్రెల ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు.




పశువైద్య అధికారుల సమన్వయంతో అవసరమైన టీకాలను నిర్ణీత సమయంలో అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. జిల్లాలో గొర్రెల పెంపకానికి మంచి అవకాశాలు ఉన్నందున సహకార సంఘాల కార్యకలాపాలను మరింత బలోపేతం చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఉత్పత్తి నుంచి మార్కెటింగ్ వరకు సమర్థవంతమైన విధానాలను అమలు చేసి, గొర్రెల పెంపకందారులకు మెరుగైన ప్రయోజనాలు కల్పించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం వనపట్ల శివారులో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న పెట్రోల్ బంక్ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి, ఇంకా చేపట్టాల్సిన పనులు, వాటి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.పెట్రోల్ బంక్ నిర్మాణ పనులను నాణ్యతా



ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టాలని, నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. నిర్మాణంలో ఎలాంటి జాప్యం లేకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.అనంతరం తెలకపల్లి మండలం చిన్నముద్దునూరు గ్రామంలో ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గానుగ నూనె ఉత్పత్తి, అమ్మకం కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా గానుగ నూనె తయారీ ప్రక్రియ, ఉత్పత్తి పరిమాణం, నాణ్యత, మార్కెటింగ్ విధానం, విక్రయాలు తదితర అంశాలపై నిర్వాహకులను జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్, వివరాలు అడిగి తెలుసుకున్నారు.గానుగ నూనె ఉత్పత్తి, మార్కెటింగ్ ద్వారా సహకార సంఘానికి, రైతులకు కలుగుతున్న ప్రయోజనాలపై కూడా వివరాలు సేకరించారు. ఉత్పత్తి నాణ్యతను కొనసాగిస్తూ మార్కెటింగ్‌ను మరింత విస్తరించేలా చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతి వివరాలు వెల్లడించిన జిల్లా కలెక్టర్

నాగర్ కర్నూల్,మన ప్రజాపక్షం:రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ సవరణ ప్రక్రియలో భాగంగా నోటీసులు, విచారణలు, డీఈఓ స్థాయి పరిశీలన, పరిష్కార ప్రక్రియకు సంబంధించిన నేటి వరకు నమోదైన వివరాలను కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు వెల్లడించారు.బుధవారం జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎస్ఐఆర్ ప్రక్రియపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ జిల్లాలోని మూడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో మొత్తం 1,15,824 నోటీసులు రూపొందించి, అదే సంఖ్యలో నోటీసులు పంపిణీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఇప్పటివరకు 1,15,494 విచారణలు నిర్వహించగా, 323 కేసుల్లో విచారణ గడువు ముగిసిందని, 7 కేసులకు రీషెడ్యూల్ గడువు ముగిసిందని జిల్లా కలెక్టర్ వివరించారు.డీఈఓ స్థాయిలో మొత్తం 1,036 కేసులు పెండింగ్‌లో ఉండగా, 123 కేసులు 5 రోజులకు పైగా పెండింగ్‌లో



ఉన్నాయని, 6,904 కేసులు వెరిఫై చేయబడి, 5 కేసులు ఇంకా వెరిఫై చేయాల్సి ఉన్నాయని కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు.అలాగే, కేటగిరీ వారీగా డిస్పోజల్ స్థితిని కూడా కలెక్టర్ వివరించారు. మొత్తం 509 కేసులు ఫైనల్‌కు అనర్హమైనవిగా గుర్తించగా, 1,06,793 కేసులు విచారణ అనంతరం ఫైనల్‌కు పార్క్ చేయబడ్డాయి, 3,862 కేసులు విచారణ లేకుండానే ఫైనల్‌కు పార్క్ చేయబడ్డాయి. ఇతర అంశాలకు సంబంధించి ఫైనల్ కోసం పార్క్ చేసిన ఓట్లు మొత్తం 5,02,767గా ఉన్నాయని తెలిపారు. అలాగే లాజికల్ డిస్క్రెపెన్సీస్ 1,00,965, నో

మ్యాపింగ్ 9,716, లాజికల్ డిస్క్రెపెన్సీస్ 154, నో మ్యాపింగ్ 355గా ఉన్నాయని వివరించారు.నియోజకవర్గాల వారీగా వివరాలను కూడా రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేశారు. నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో 43,569, అచ్చంపేట 39,594, కొల్లాపూర్ 32,687 నోటీసులు జారీ చేయాల్సినవిగా నమోదయ్యాయని, ఆయా నియోజకవర్గాల్లో ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతిని సమీక్షించినట్లు కలెక్టర్ తెలిపారు.ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రతి దశను నిబంధనల ప్రకారం, పారదర్శకంగా నిర్వహిస్తున్నామని, రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ అభిప్రాయాలు, అభ్యంతరాలు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని, యస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా నేటి సాయంత్రం నాలుగు గంటల వరకు నమోదు ప్రక్రియ ముగిస్తుందని, కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరిండెంట్ రవి కుమార్, ఎన్నికల డిటీ కల్పన, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎండి హబీబ్, ఎండి హుస్సేన్, బాలకృష్ణ, హరి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ మోసాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి

జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్
పోలీస్ అధికారులు ఎవ్వరూ ఫోన్ లో డిజిటల్ అరెస్ట్ చేయరు
జిల్లా ఎస్పీ కె. నరసింహ

సూర్యాపేట,మన ప్రజాపక్షం:
సైబర్ మోసాల నివారణ, ప్రజల్లో అవగాహన కల్పించేందుకు సూర్యాపేట జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ప్రతి బుధవారం నిర్వహిస్తున్న పోలీస్ ప్రజా భరోసా, "సైబర్ జాగ్రత్త్ దివాస్" కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సైబర్ మోసాల నివారణ, ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ధ్రువీకరించండి 'ఆగండి, ఆలోచించండి, ధృవీకరించిండి నిర్ణయం తీసుకోండి' అనే నినాదంతో రూపొందించిన అవగాహన పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, జిల్లా ఎస్పీ కె. నరసింహ సంబంధిత అధికారులతో కలిసి పోస్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఐఏఎస్ మాట్లాడుతూ, ప్రస్తుత డిజిటల్ యుగంలో సాంకేతిక పరిజ్ఞానంతో పాటు డిజిటల్ అవగాహన, సైబర్ భద్రతపై జ్ఞానం ప్రతి ఒక్కరికీ అవసరమన్నారు. ప్రజలు సైబర్ మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలని, తమ కుటుంబ సభ్యులు, స్నేహితులు, చుట్టుపక్కల వారిని కూడా అప్రమత్తం చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరూ "సైబర్ వారియర్"గా మారి సైబర్ నేరాల నివారణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనుమానిత వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, సోషల్ మీడియా సందేశాలు, అనుమానాస్పద లింకులను అనుసరించవద్దని కలెక్టర్ సూచించారు. తెలియని వ్యక్తులు సూచించే పెట్టుబడులు, ఆన్‌లైన్ టాస్కులు, అధిక లాభాల పథకాలలో భద్రతను నిర్ధారించుకోకుండా డబ్బులు పెట్టుబడి పెట్టవద్దన్నారు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించవచ్చనే అత్యాశకు లోనుకావద్దని ప్రజలను హెచ్చరించారు. తెలియని అనుమానస్పద లింకులపై అనుసరించి అపరిచితులకు డబ్బు పంపవద్దు,ఓటీపీ, పిన్, సీవీవి పాస్‌వర్డ్‌లు ఎవరికీ చెప్పవద్దు. అనుమానాస్పద యాప్‌లను డౌన్‌లోడ్ చేయవద్దు. తక్కువ పెట్టుబడితో

భారీ లాభాలు వస్తాయనే ఆఫర్లను నమ్మవద్దు. సోషల్ మీడియాలో వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలను పంచుకోవద్దన్నారు. పోలీస్,సిబిఐ,సిఐడి,ఆర్బిఐ వంటి సంస్థల పేరుతో వచ్చే బెదిరింపు కాల్స్‌ను నమ్మవద్దు. "డిజిటల్ అరెస్ట్" పేరుతో ఎవరైనా డబ్బులు అడిగితే వెంటనే 1930కు సమాచారం ఇవ్వాలి. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930కు కాల్ చేయాలి లేదా ఎఎవతీఎతీఅఎవ.స్రశీజ.అఅలో ఫిర్యాదు చేయాలి అని కలక్టర్ అన్నారు.జిల్లా ఎస్పీ కె. నరసింహ మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలో సైబర్ నేరాల నివారణ కోసం నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి బుధవారం నిర్వహించే పోలీస్ ప్రజాబరోసా, సైబర్ జాగ్రత్త్ దివాస్ కార్యక్రమాల్లో భాగంగా ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ విభాగం సూచనల మేరకు జిల్లా పోలీస్ శాఖ అప్రమత్తంగా పనిచేస్తోందన్నారు. ప్రజల అత్యాశ, అవగాహన లోపాన్ని సైబర్ నేరగాళ్లు తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారని ఎస్పీ తెలిపారు. ఫోన్ కాల్స్, సోషల్ మీడియా ప్లాట్‌ఫార్మ్‌లు, వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, టెలిగ్రామ్, మెయిల్ తదితర మార్గాల ద్వారా ప్రజలను సంప్రదించి వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలను సేకరించి మోసాలకు పాల్పడుతున్నారని వివరించారు. తక్కువ పెట్టుబడితో తక్కువ సమయంలో భారీ లాభాలు వస్తాయని నమ్మించి సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేస్తున్నారని ఎస్పీ తెలిపారు. ఆన్‌లైన్ ట్రేడింగ్, పెట్టుబడులు, టాస్క్‌లు, వర్చువల్ అకౌంట్ల పేరుతో నకిలీ యాప్‌లు, వెబ్‌సైట్లలో డబ్బులు జమ చేయించి, అకౌంట్‌లో భారీ మొత్తాలు ఉన్నట్లుగా చూపించి, వాటిని విత్‌డ్రా చేసుకునేందుకు మరింత డబ్బు చెల్లించాలని కోరుతూ మోసాలకు పాల్పడుతున్నారని చెప్పారు. సీబీఐ, సీఐడీ, ఐబీ తదితర కేంద్ర దర్యాప్తు సంస్థల పేర్లు ఉపయోగిస్తూ, పోలీస్ అధికారులు లేదా ఇతర అధికారుల ఫొటోలు, నకిలీ గుర్తింపు కార్డులు చూపిస్తూ వీడియో కాల్స్ చేసి మీపై కేసు నమోదైంది.మీ ఫోన్‌లో అక్రమ కార్యకలాపాలు గుర్తించాం.మీరు డిజిటల్ అరెస్ట్‌లో ఉన్నారు అంటూ



ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి డబ్బులు డిమాండ్ చేస్తున్నారని ఎస్పీ తెలిపారు. మాదకద్రవ్యాల రవాణా, మనీలాండరింగ్, మానవ అక్రమ రవాణా తదితర నేరాలతో మీకు సంబంధం ఉందని చెప్పి కేసుల నుంచి తప్పించాలంటే డబ్బులు చెల్లించాలని కోరడం సైబర్ నేరగాళ్ల మోసపూరిత పద్ధతి అని తెలిపారు. "డిజిటల్ అరెస్ట్" అనే విధానం లేదని ప్రజలు స్పష్టంగా గుర్తించాలని ఎస్పీ సూచించారు. ఏ ప్రభుత్వ లేదా పోలీస్ అధికారి ఫోన్ లేదా వీడియో కాల్ ద్వారా బెదిరించి డబ్బులు చెల్లించాలని కోరితే నమ్మవద్దన్నారు. ఎవరైనా సైబర్ మోసానికి గురైనట్లయితే ఆలస్యం చేయకుండా వెంటనే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేయాలని ఎస్పీ సూచించారు. మోసానికి సంబంధించిన ఫోన్ నంబర్లు, మెసేజ్‌లు, లింకులు, బ్యాంక్ లావాదేవీ వివరాలు, స్క్రీన్‌షాట్‌లు వంటి ఆధారాలను భద్రపరచుకోవాలని తెలిపారు. "గోల్డెన్ అవర్"ను సద్వినియోగం చేసుకుంటే మోసపోయిన నగదును నిలిపివేయడం లేదా రికవరీ చేసే అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు. అందువల్ల మోసం జరిగిన విషయం దాచకుండా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐఏఎస్ లు అనూష, రవితేజ , సూర్యాపేట డివిజన్ డీఎస్పీ ప్రసన్న కుమార్, పట్టణ ఇన్‌స్పెక్టర్ వెంకటయ్య, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ రామారావు, టెక్నికల్ టీమ్ ఎస్ఐ సాయిరామ్, ఆర్ఎస్ఐ సాయిరామ్, సురేష్, చివ్వెంల ఎస్ఐ మహేష్, జిల్లా సైబర్ సెక్యూరిటీ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

వేరుశనగ రైతులకు డీకార్టికేటర్ యంత్రం ఎంతో ఉపయోగకరం

యంత్రం పనితీరు, సామర్థ్యం, రైతులకు అందుతున్న సేవలపై ఆరా తీసిన జిల్లా కలెక్టర్

నాగర్ కర్నూల్,మన ప్రజాపక్షం:వేరుశనగ పంట సాగు చేసే రైతులకు పంట అనంతర ప్రక్రియలో ఇబ్బందులను తగ్గించి, శ్రమను ఆదా చేసేందుకు అందుబాటులోకి తీసుకొచ్చిన డీకార్టికేటర్ యంత్రం రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ తెలిపారు.అచ్చంపేట నియోజకవర్గంలోని ఉప్పునుంతల మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేరుశనగ గింజల నుంచి పొట్టు తొలగించే డీకార్టికేటర్ యంత్రం ద్వారా నిర్వహిస్తున్న ప్రక్రియను జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ బుధవారం పరిశీలించారు. అచ్చంపేట సబ్ కలెక్టర్ సలోని చాబ్రాతో కలిసి జిల్లా కలెక్టర్ యంత్రం పనితీరును స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా యంత్రం ఏర్పాటు చేసిన ఉద్దేశ్యం, దాని పనితీరు, సామర్థ్యం, ఒకేసారి ఎంత పరిమాణంలో వేరుశనగను శుభ్రపరచి గింజలను వేరు చేయగలదు, రైతులకు ఏ విధంగా సేవలు అందిస్తున్నారనే అంశాలపై కలెక్టర్ సంబంధిత అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. వేరుశనగ కాయల నుంచి పొట్టును తొలగించి, నాణ్యమైన గింజలను వేరు చేసే ప్రక్రియను అధికారులు కలెక్టర్‌కు వివరించారు.వేరుశనగ సాగులో పంట కోత అనంతరం గింజలను వేరు చేయడం, శుభ్రపరచడం వంటి పనులకు రైతులు గతంలో ఎక్కువ సమయం, శ్రమ వెచ్చించాల్సి వచ్చేదని, యాంత్రీకరణ ద్వారా ఈ ప్రక్రియను సులభతరం చేయవచ్చని, ముఖ్యంగా చిన్న, సన్నకారు రైతులకు ఇటువంటి యంత్రాలు అందుబాటులో ఉండటం వల్ల పంట అనంతర పనుల్లో శ్రమ, సమయం ఆదా అవుతుందని తెలిపారు.ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ యంత్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకునేలా అవసరమైన అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. వేరుశనగ సాగు చేసే రైతులకు యంత్రం ద్వారా అందించే సేవలపై గ్రామీణ ప్రాంతాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు.రైతులకు వ్యవసాయ



యాంత్రీకరణ సేవలు మరింత అందుబాటులోకి తీసుకురావడం ద్వారా వ్యవసాయ పనుల్లో ఆధునిక పద్ధతులను ప్రోత్సహించవచ్చని కలెక్టర్ తెలిపారు. పంటల సాగు నుంచి పంట అనంతర ప్రక్రియ వరకు రైతులకు అవసరమైన సాంకేతిక, యాంత్రీకరణ సేవలను అందుబాటులోకి తీసుకురావడంపై దృష్టి సారించాలని అధికారులకు సూచించారు.జిల్లా కలెక్టర్ వెంట వ్యవసాయ శాఖ మరియు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘానికి సంబంధించిన అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మోదీ 25 ఏళ్ల ప్రజాసేవకు మద్దతుగా సేవా జ్యోతి యాత్ర

నాగర్ కర్నూల్,మన ప్రజాపక్షం:నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో బిజెపి శ్రేణులు వికసిత్ భారత్ సేవా జ్యోతి ర్యాలీ ఘనంగా నిర్వహించారు.సాయి గార్డెన్‌లో 'వికసిత్ భారత్ సంకల్ప సభ'ను లైవ్ ద్వారా బీజేపీ నాయకులు, కార్యకర్తలు వీక్షించారు.బీజేపీ జిల్లా అధ్యక్షుడు వేముల నరేందర్ రావు ఆధ్వర్యంలో సేవా జ్యోతి ర్యాలీ నిర్వహించారు.అయితే ఈ సేవా జ్యోతి ర్యాలీ అంబేద్కర్ చౌరస్తా వరకు కొనసాగింది.ప్రధాని నరేంద్ర మోదీ ప్రజాసేవ, సుపరిపాలనకు మద్దతుగా బీజేపీ శ్రేణులు నినాదాలు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుళ్ల వీరేందర్ గౌడ్ హాజరయ్యారు. మోదీ 25 ఏళ్ల ప్రజా జీవితంలో దేశాభివృద్ధి, పేదల సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చారని వీరేందర్ గౌడ్ అన్నారు.గుజరాత్ సీఎంగా ప్రారంభమైన మోదీ ప్రస్థానం నేడు దేశ ప్రధానిగా



కొనసాగుతోందన్నారు.భారతదేశాన్ని ప్రపంచంలో శక్తివంతమైన దేశంగా నిలబెట్టే దిశగా మోదీ పాలన కొనసాగుతుందని అన్నారు.వికసిత్ భారత్--2047 లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వీరేందర్ గౌడ్ పిలుపునిచ్చారు.దేశ ఆర్థిక వ్యవస్థను మూడో స్థానానికి తీసుకెళ్లే దిశగా మోదీ కృషి చేస్తున్నారని అన్నారు.పేదల ఖాతాల్లోకి నేరుగా ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందుతున్నాయని వెల్లడించారు. కరోనా అనంతరం పేదలకు కేంద్ర ప్రభుత్వం ఉచిత రేషన్ బియ్యం అందిస్తుందని అన్నారు. తెలంగాణలో జాతీయ రహదారుల ద్వారా అన్ని ప్రాంతాలకు మెరుగైన కనెక్టివిటీ మెరుగుపడిందని అన్నారు.మహిళల ఆత్మగౌరవం కోసం దేశవ్యాప్తంగా మరుగుదొడ్ల నిర్మాణం,గ్రామాల్లో సీసీ రోడ్లు, వీధి దీపాలు, స్మశానవాటికలు, పల్లె ప్రకృతి వనాల అభివృద్ధి ఇలా దేశ అభివృద్ధిలో ప్రధాని మోదీ కృషి ఎనలేనిదని వీరేందర్ గౌడ్ కొనియాడారు.వికసిత్ భారత్ లక్ష్య సాధనకు బీజేపీ కార్యకర్తలు అంకితభావంతో పనిచేయాలన్నారు.కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి నాయకులు,వివిధ మోర్చాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

సైబర్ జాగృతి దివస్ సందర్భంగా
అవగాహన పోస్టర్ల ఆవిష్కరణ

జనగామ, మన ప్రజాపక్షం:సైబర్ నేరాల పట్ల ప్రజల్లో విస్తృత అవగాహన పెంపొందించే లక్ష్యంతో నిర్వహిస్తున్న 'సైబర్ జాగృతి దివస్' కార్యక్రమంలో భాగంగా డీసీపీ రాజా మహేంద్ర నాయక్ (ఐపీఎస్) తెలుగు మరియు ఇంగ్లీష్ భాషలలో ప్రత్యేకంగా రూపొందించిన సైబర్ అవేర్‌నెస్ పోస్టర్లను బుధవారం ఆవిష్కరించారు.సమాజంలో పెరుగుతున్న డిజిటల్ నేరాలను అరికట్టడానికి పోలీసు శాఖ చేపడుతున్న ఈ ప్రచార కార్యక్రమం ఎంతో కీలకమైనదని ఆయన తెలిపారు. ?ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ, ప్రస్తుతం సమాజంలో రోజురోజుకూ పెరుగుతున్న ఆన్‌లైన్ మోసాలు, ఫిషింగ్ లింకులు, అనుమానాస్పద ఫోన్ కాల్స్ మరియు సందేశాల పట్ల ప్రతి ఒక్కరూ నిరంతరం అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు.సైబర్ నేరగాళ్ళు కొత్త పద్ధతులతో ప్రజలను బురిడీ కొట్టిస్తున్నారని, జాగ్రత్తగా లేకపోతే ఆర్థికంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు.?ఈ నెల సైబర్ అవేర్‌నెస్ ప్రచారానికి ప్రధాన సందేశంగా "ఆగండి. ఆలోచించండి. అడుగు వేయండి" అనే నినాదాన్ని నిర్ణయించినట్లు ఆయన వెల్లడించారు. తెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, అనుమానాస్పద ఆఫర్లు లేదా బ్యాంకింగ్ లింకులను వెంటనే నమ్మకూడదని, తొందరపడకుండా ముందుగా ఆగి ఆలోచించి, సంబంధిత సమాచారాన్ని క్షుణ్ణంగా ధృవీకరించిన తర్వాతే తదుపరి చర్యలు తీసుకోవాలని ప్రజలకు సూచించారు.?ప్రజలు తాము సైబర్ మోసాల బారిన పడకుండా జాగ్రత్త పడటమే కాకుండా, ఈ సైబర్ నేరాల పట్ల తమ కుటుంబ సభ్యులకు, స్నేహితులకు మరియు చుట్టుపక్కల వారికి కూడా అవగాహన కల్పించాలని డీసీపీ రాజా మహేంద్ర



నాయక్ పిలుపునిచ్చారు. సైబర్ భద్రతను ప్రతి ఒక్కరూ బాధ్యతగా స్వీకరించినప్పుడే సురక్షితమైన డిజిటల్ సమాజాన్ని నిర్మించగలమని ఆయన పేర్కొన్నారు.



డీసీఆర్‌బీ, ఐటీ విభాగాల పనితీరుపై ఎస్పీ కె. నరసింహ సమీక్ష

సూర్యాపేట,మన ప్రజాపక్షం:
సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయంలోని తన చాంబర్‌లో జిల్లా ఎస్పీ కె. నరసింహ డిస్ట్రిక్ట్ క్రైమ్ రికార్డ్ బ్యూరో, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కేసుల దర్యాప్తు పురోగతి, కోర్టు కేసుల నిర్వహణ, సాంకేతిక వ్యవస్థల వినియోగంపై సమీక్షించారు. పోలీస్ స్టేషన్ల పనితీరుపై కార్యాలయ సిబ్బంది సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా పనిచేస్తూ, కేసుల నమోదు నుంచి కోర్టులో ట్రయల్ పూర్తయ్యే వరకు ప్రతి కేసును నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. కేసుల దర్యాప్తు పెండింగ్ లేకుండా చర్యలు చేపట్టాలని,కోర్టు ఫైల్స్ పెండింగ్ లేకుండా చూడాలని,ఈ-సాక్షి నమోదు ప్రక్రియలో ఎలాంటి పెండింగ్ లేకుండా చూడాలని,సమన్స్, వారంట్లను ఎప్పటికప్పుడు అమలు చేయాలని,అరెస్టులు పెండింగ్ లేకుండా నిరంతరం పర్యవేక్షించాలని,కేసులకు సంబంధించిన సమాచారాన్ని అంతర్జాలంలో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని,కేసుల పురోగతిపై డీసీఆర్బీ, ఐటి సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ చేయాలని,ఇంటి వద్ద నుంచే కేసు నమోదు విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని,కేసుల దర్యాప్తు వేగవంతంగా పూర్తయ్యేలా, కోర్టు కేసులలో పెండింగ్ తగ్గేలా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎస్పీ సూచించారు.

వెంటిలేషన్ లోపాలపై
ఎంపీడీవో హెచ్చరిక

తరగతి గదుల్లో గాలి,వెలుతురు సక్రమంగా ఉండేలా చూసుకోవాలని పాఠశాల యాజమాన్యానికి ఆదేశం

బుధవారం వడ్డిచెర్ల గ్రామం లోని మై మాస్టర్ పబ్లిక్ స్కూల్ ను సందర్శించిన ఎంపీడీవో శివశంకర్ రెడ్డి



మనప్రజాపక్షం,
లింగాలఘణపురం:అక్టోబర్ 7:
మండలం లోని వడ్డిచర్ల మై మాస్టర్ పబ్లిక్ స్కూల్ పై వడ్డిచెర్ల యువకులు ప్రజావాణి లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు పంచాయతీ సెక్రటరీ రమ్య తో పాటు ఎంపీడీవో శివశంకర్ రెడ్డి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతి గదులు, విద్యార్థులకు కల్పించిన మౌలిక వసతులను పరిశీలించారు.

తరగతి గదుల్లో సరైన వెంటిలేషన్, గాలి ప్రసరణ సరిగా లేకపోవడాన్ని ఎంపీడీవో



గమనించారు. విద్యార్థులు ఎక్కువ సమయం తరగతి గదుల్లోనే గడుపుతున్న నేపథ్యంలో గాలి, వెలుతురు సక్రమంగా ఉండటం అత్యంత ముఖ్యమని తెలిపారు.

పాఠశాల యాజమాన్యంతో మాట్లాడిన ఎంపీడీవో..విద్యార్థుల ఆరోగ్యం, భద్రతకు ఇబ్బంది కలగకుండా అవసరమైన మార్పులు చేపట్టాలని సూచించారు.తరగతి గదుల్లో సరైన గాలి, వెలుతురు అందేలా



వెంటిలేషన్ సౌకర్యాలను మెరుగుపరచాలని ఆదేశించారు.

నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు

నిబంధనలకు అనుగుణంగా పాఠశాలలో మౌలిక వసతులు కల్పించడంతో పాటు విద్యార్థులకు సురక్షితమైన, ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాల్సిన బాధ్యత యాజమాన్యంపై ఉందని ఎంపీడీవో శివశంకర్ రెడ్డి స్పష్టం చేశారు. లోపాలను వెంటనే సరిచేయాలని,నిర్లక్ష్యం చేస్తే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో రెండు రోజుల జైలు శిక్ష... రూ.2వేలు జరిమానా

నాగర్ కర్నూల్,మన ప్రజాపక్షం:
డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడిన నంది పడ్డమాన్ గ్రామానికి చెందిన చెన్నయ్యకు కోర్టు శిక్ష విధించింది.మద్యం సేవించి వాహనం నడిపిన కేసులో చెన్నయ్యను పోలీసులు కోర్టులో హాజరుపరిచారు.కేసును విచారించిన సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ రామ్ గోపాల్ చెన్నయ్యకు 2 రోజుల జైలు శిక్ష విధించారు.అలాగే రూ.2,000 జరిమానా కూడా చెల్లించాలని కోర్టు ఆదేశించింది.ఈ సందర్భంగా డ్రంక్ అండ్ డ్రైవ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు.ఈ విషయాన్ని నాగర్ కర్నూల్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ వెంకట్ రెడ్డి తెలిపారు.





వన్యప్రాణి వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు క్విజ్ పోటీలు

అచ్చంపేట,మన ప్రజాపక్షం:
అమ్రాబాద్ డివిజన్ అటవీ శాఖ ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు నిర్వహించారు. వన్యప్రాణులు, అడవులు, జీవవైవిధ్యం, పర్యావరణ పరిరక్షణపై అటవీ శాఖ అధికారులు పోటీలు నిర్వహించారు.వివిధ పాఠశాలల నుంచి విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా అడవుల ప్రాముఖ్యత, వన్యప్రాణుల సంరక్షణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ వన్యప్రాణులు, అటవీ సంరక్షణ చర్యలపై ప్రశ్నలు ఇవ్వగా, క్విజ్ పోటీల్లో ప్రథమ స్థానంలో సోషల్ వెల్ఫేర్ స్కూల్, మన్ననూర్ బాలికల జట్టు, ద్వితీయ స్థానంలో పిటిజి బాయ్స్ స్కూల్, మన్ననూర్ బాలుర జట్టు ప్రతిభ చూపించాయి.పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు అటవీ శాఖ అధికారులు అభినందనలు తెలిపారు.విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే ప్రకృతి, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించడమే లక్ష్యం అన్నారు. భవిష్యత్ తరాలను అటవీ సంరక్షణలో భాగస్వాములను చేసేందుకు కార్యక్రమాలు చేపడతమన్నారు.కార్యక్రమంలో డిఎఫ్ఓ యశ్ చంద్ర ప్రకాష్ సింగల్, ఎఫ్ఆర్ఓ ఎన్.వీరేశం, ఎఫ్ఎన్ఓలు ప్రశాంత్, జంగయ్య, డిఆర్ఓ రాఘవేంద్ర,ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు, ఇతర అటవీ సిబ్బంది పాల్గొన్నారు.





ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్‌రెడ్డి ఆర్టీసీ ఎన్నికల ప్రచారం

నాగర్ కర్నూల్,మన ప్రజాపక్షం:
ఆర్టిసి ఎన్నికలలో బాణం గుర్తుకు ఓటేసి కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఉద్యోగులకు ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన నాగర్ కర్నూల్ డిపో పరిధిలోని ఆర్టీసీ ఉద్యోగులను కలిసి బుధవారం నాడు ప్రచారం నిర్వహించారు. డిపోలోని అన్ని సెక్షన్ల ఉద్యోగులను కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఎమ్మెల్సీ.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీజీఎస్ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని హామీ ఇచ్చారు.ఆర్టీసీ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పిస్తామని వెల్లడించారు.ఉద్యోగుల పెండింగ్ బకాయిలను పూర్తిగా చెల్లిస్తామని ఎమ్మెల్సీ హామీ ఇచ్చారు.రిటైర్మెంట్ అయిన ఆర్టీసీ ఉద్యోగుల బకాయిలను సైతం చెల్లిస్తామని ప్రకటించారు.రాబోయే రోజుల్లో ఆర్టీసీలో బస్సుల సంఖ్య పెంచుతామని వెల్లడించారు. డ్రైవర్లు, కండక్టర్లు, మెకానిక్‌ల నియామకాలు చేపడతామని హామీ ఇచ్చారు.మహబూబ్‌నగర్ రీజియన్ జిల్లా అధ్యక్షులు వి.ఎస్. నారాయణ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఎన్నికల్లో బాణం గుర్తుకు రెండు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సీపీఎం నాయకులు విజ్ఞప్తి చేశారు.ఆర్టీసీ ఉద్యోగులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని సీపీఎం నాయకుల హామీ ఇచ్చారు.కార్యక్రమంలో హాజరైన సీపీఎం నాయకులు ఆరు శ్రీనివాస్,డిపో చైర్మన్ పరుశురాం, డిపో అధ్యక్షులు బాబురావు, కార్యదర్శి పెంటయ్య, మహిళా ఉద్యోగులు, ఆర్టీసీ సిబ్బంది పద్మ, నిర్మల, వరలక్ష్మి, చంద్రకళ, మాధవి,రాము, వెంకటేష్, వంశీధర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

రాహుల్ గాంధీ అరెస్టు నిరసిస్తూ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ నిరసన

సూర్యాపేట,మన ప్రజాపక్షం:
కేంద్ర ఎన్నికల కమిషన్ జ్ఞానేశ్ కుమార్ ను అరెస్టు చేసి ఓటు చోరీపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేస్తూ శాంతియుతంగా నిరసన చేస్తున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో పాటు మరికొందని అరెస్ట్ చేయడం హేయమైన చర్య అని యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద ఎసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్, డిసిసి అధ్యక్షులు గుడిపాటి నర్సయ్యలా సూచనలతో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు జావేద్ బేగ్ ఆధ్వర్యంలో టైర్లు దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఓట్ చోరీకి పాల్పడుతుందని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చెప్తున్న నాడు ఎవరు పట్టించుకోలేదని నేడు సిఇసి జ్ఞానేశ్ కుమార్ ఆలంబిస్తున్న తీరుతో తేటతెల్లమైందని అన్నారు. కమిషన్లోని మిగతా ఇద్దరు సభ్యుల తీర్మానం లేకుండా జ్ఞానేష్ కుమార్ ఏకపక్షంగా అధికార బిజెపికి అనుకూలంగా వ్యవహరిస్తూ కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉండే సామాజిక వర్గాల ఓట్లను తొలగించేందుకు భారీ



కుట్రను చేశారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే జ్ఞానేశ్ కుమార్ ను విధుల నుండి తొలగించి అరెస్టు చేసి ఓటు చోరీపై సమగ్ర విచారణ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీతో కలిసి యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షులు బైరు వెంకన్న గౌడ్, అంజద్ అలీ, జిల్లా కోశాధికారి కక్కిరేణి శ్రీనివాస్, కౌన్సిలర్లు నాగుల వాసు, భానుతు సైదులు నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అక్కినపల్లి జానయ్య,గడ్డం వెంకన్న,ఇశ్రార్ అహ్మద్,రుద్రంగి రవి, నరేందర్ నాయుడు, సాయి నేత,దంతాల సాయి నవీన్, సాజిత్ ఖాన్ (నీడ్స్),గుణగంటి సైదులు యూత్ కాంగ్రెస్ జిల్లా సోషల్ మీడియా కోర్డినేటర్ బాణాల పవన్, కోకోర్డినేటర్ వినయ్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అనిల్ మల్లేపక, దంతలా నవీన్, యూత్ కాంగ్రెస్ మండల్ ఉపాధ్యక్షులు కప్పల మహేష్ యూత్ కాంగ్రెస్ నాయకులు లక్ష్మణ్, రఫీ, ఆదిల్ భార్గవ్, శివ,భారత్, అభి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

కల్వకుర్తి సబ్ డివిజన్ కమిటీ అధ్యక్షుడిగా కలకొండ శ్రీనివాసులు



కల్వకుర్తి,మన ప్రజాపక్షం:
తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ ఎ-82 కల్వకుర్తి సబ్ డివిజన్ కమిటీ ఎన్నికలు బుధవారం నిర్వహించారు. డివిజన్ అధ్యక్షుడు ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి పాలాది పరశురాములు ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించారు. ఈ ఎన్నికల్లో కల్వకుర్తి సబ్ డివిజన్ కమిటీ అధ్యక్షుడిగా కలకొండ శ్రీనివాసులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు కలకొండ శ్రీనివాసులు మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారం, ఉద్యోగుల హక్కుల పరిరక్షణ, ఉద్యోగుల సంక్షేమం కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యోగులు, పట్టణ ప్రముఖులు నూతన అధ్యక్షుడిని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.



మినీ ట్యాంక్ బండ్‌పై దసరా పండుగ ఏర్పాట్ల పర్యవేక్షణ

నాగర్ కర్నూల్,మన ప్రజాపక్షం:
దసరా పండుగను పురస్కరించుకొని మినీ ట్యాంక్ బండ్‌పై ప్రత్యేక శుభ్రత, పారిశుద్ధ్య ఏర్పాట్లను ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ సునీంద్ర, మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, కౌన్సిలర్ పడిగే శంకర్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దసరా వేడుకలకు వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. ట్యాంక్ బండ్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని అధికారులకు సూచనలు చేశారు.పారిశుద్ధ్య నిర్వహణలో నిర్లక్ష్యం లేకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సిబ్బందికి ఆదేశాలు చేశారు. పండుగ సందర్భంగా ప్రజలకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించడమే లక్ష్యంగా ఏర్పాట్లు జరగాలని సూచించారు.

విద్యార్థులకు బూట్లు పంపిణీ

చిలుకూరు, మన ప్రజాపక్షం:
చిలుకూరు మండలం కొండాపురం ప్రాథమిక పాఠశాలలో బుధవారం విద్యార్థులకు బూట్లు, సాక్షులు, బెల్ట్ లు సర్పంచ్ బాబు చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ బాబు మాట్లాడుతూ ప్రైవేట్ స్కూల్ లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉండాలని, అన్ని వసతులతో పిల్లలకు యూనిఫామ్, బూట్లు, బెల్ట్ లు ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. అందరూ ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చదివించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురగాని లింగయ్య, ఓరుగంటి నాగేశ్వరరావు, పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



నూతన ప్రెస్ క్లబ్ కార్యవర్గం ఎన్నిక

చిలుకూరు,మన ప్రజాపక్షం:
చిలుకూరు మండల కేంద్రంలో నూతన ప్రెస్ క్లబ్ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతన కమిటీ అధ్యక్షులుగా షేక్ మేరా సాహెబ్, ఉపాధ్యక్షులుగా నూకపశీగు వీరబాబు, ప్రధాన కార్యదర్శిగా కందుకూరి వంశీకృష్ణ, సహాయ కార్యదర్శిగా అమరగాని కృష్ణ గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కమిటీ సభ్యులుగా కందుకూరి కృష్ణమూర్తి, మల్లెపంగు ఉపేందర్, బొలిశెట్టి నాగేంద్రబాబు, వేముల వెంకట్, మహమ్మద్ అయినుద్దీన్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన చిలుకూరు మండలం ప్రెస్ క్లబ్ కమిటీ ద్వారా చిలుకూరు మండలంలోని ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి సమిష్టిగా కృషి చేస్తామని అన్నారు. పాత్రికేయుల సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు, అధికారులకు మధ్య వారధిగా నిలిచేందుకు కృషి చేస్తామని తెలిపారు.

సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ రావాల్సిందే

రైల్వే అభివృద్ధిలో సూర్యాపేటను విస్మరిస్తే ఉద్యమం ఉధృతం

సూర్యాపేట,మన ప్రజాపక్షం:సూర్యాపేట జిల్లా కేంద్రం మీదుగా బుల్లెట్ ట్రైన్ కారిడార్ ఏర్పాటు చేసి, సూర్యాపేటలో రైల్వే స్టేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ సూర్యాపేట జిల్లా కేంద్రంలోని రైతు బజార్ అంబేద్కర్ విగ్రహం వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్ష55 రోజుకు చేరుకుంది. ఈ దీక్షకు బుధవారం తెలంగాణ గృహ కార్మిక యూనియన్ పాల్గొని సంపూర్ణమద్దతు తెలిపారు.ఈ సందర్భంగా తెలంగాణగృహ కార్మిక యూనియన్ జిల్లా కోఆర్డినేటర్ కాసా అనసూయ పాల్గొనిమాట్లాడుతూ హైదరాబాద్-చెన్నై బుల్లెట్ ట్రైన్ మార్గంలో సూర్యాపేటను అనుసంధానం చేయాలని డిమాండ్ చేశారు. సూర్యాపేట జిల్లా కేంద్రానికి బుల్లెట్ ట్రైన్ సౌకర్యం కల్పిస్తే జిల్లా ప్రజలకు మెరుగైన రవాణా సదుపాయాలు అందుబాటులోకి రావడంతో పాటు, వ్యాపారం, ఉపాధి, పరిశ్రమలు, విద్యా రంగాలకు కూడా ప్రయోజనం కలుగుతుందని అన్నారు.రాష్ట్రంలో రైల్వే అభివృద్ధి విషయంలో సూర్యాపేట జిల్లాకు తగిన ప్రాధాన్యత కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని హైదరాబాద్-సూర్యాపేట-చెన్నై బుల్లెట్ ట్రైన్ కారిడార్ ఏర్పాటుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపాలని డిమాండ్ చేశారు.సూర్యాపేట మీదుగా బుల్లెట్ ట్రైన్ మార్గం సాధించే వరకు ప్రజా ఉద్యమాన్ని కొనసాగిస్తామని, అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా ఉద్యమంలో భాగస్వాములు కావాలని కాసా అనసూయ పిలుపునిచ్చారు. సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ సాధించేందుకు చేపట్టిన రిలే నిరాహార దీక్షలకు గృహ కార్మికులు పూర్తి మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ఈ



కార్యక్రమంలో తెలంగాణ గృహ కార్మిక యూనియన్ సూర్యాపేట పట్టణ అధ్యక్షురాలు సర్పు నీలిమ, ఉపాధ్యక్షురాలు నిమ్మల దివ్య, ప్రధాన కార్యదర్శి కోడూరి నిర్మల, సహాయ కార్యదర్శి మక్కా వరలక్ష్మి, సభ్యులు అనసూర్య, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ ఉద్యోగమే లక్ష్యంగా ముందుకు సాగాలి

ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకుని పట్టుదలతో సాధించాలి

350 మంది నిరుద్యోగ యువతీ యువకులకు 45 రోజుల పాటు ఉచిత శిక్షణ

నల్లగొండ,మన ప్రజాపక్షం:
పోలీస్ శాఖలో ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించాలనే లక్ష్యంతో శిక్షణ పొందుతున్న నిరుద్యోగ యువతీ యువకులు క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర సాధనతో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, ఎస్పీ శరత్ చంద్ర పవార్ సూచించారు.నల్లగొండ జిల్లా పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌లో ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం నిర్వహిస్తున్న 45 రోజుల ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్, ఎస్పీ పరిశీలించారు. సుమారు 350 మంది నిరుద్యోగ యువతీ యువకులు ఈ శిక్షణలో పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా శిక్షణ పొందుతున్న అభ్యర్థులతో కలెక్టర్, ఎస్పీ మాట్లాడి వారి ప్రిపరేషన్, శిక్షణలో ఎదురవుతున్న ఇబ్బందులు, అందుతున్న సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.పోలీస్



ఉద్యోగాల ఎంపిక ప్రక్రియలో రాత పరీక్షతో పాటు ఇతర దశలు కూడా కీలకమని అధికారులు సూచించారు. అభ్యర్థులు కేవలం పుస్తకాలు చదవడానికే పరిమితం కాకుండా గత సంవత్సరాల ప్రశ్నపత్రాలను పరిశీలిస్తూ, మాక్ టెస్టులు రాస్తూ పరీక్ష విధానంపై అవగాహన పెంచుకోవాలని ఎస్పీ సూచించారు.ప్రతి రోజూ నిర్దిష్ట సమయాన్ని చదువుకు కేటాయించడంతో పాటు, తాము బలహీనంగా ఉన్న అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు.పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే సమయంలో మొబైల్ ఫోన్, సోషల్ మీడియా వల్ల విలువైన సమయం వృథా కాకుండా జాగ్రత్తగా ఉండాలని ఎస్పీ సూచించారు. ఉద్యోగం సాధించడమే లక్ష్యంగా పెట్టుకుని దాని కోసం ప్రతిరోజూ ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని



అన్నారు.అలాగే పోలీస్ ఉద్యోగాల ఎంపికలో శారీరక దృఢత్వం కూడా అత్యంత కీలకమని, అభ్యర్థులు ప్రతిరోజూ పరుగు, వ్యాయామం చేస్తూ ఫిజికల్ ఫిట్‌నెస్‌ను మెరుగుపరుచుకోవాలని సూచించారు.ఉచిత శిక్షణకు హాజరవుతున్న అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన మౌలిక సదుపాయాలు, శిక్షణకు సంబంధించిన వసతులు అందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని యువత పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, క్రమశిక్షణతో శిక్షణ పొంది పోలీస్ ఉద్యోగాన్ని సాధించి తమ భవిష్యత్తుకు బలమైన పునాది వేసుకోవాలని కలెక్టర్, ఎస్పీ పిలుపునిచ్చారు.

మిల్లర్ల ఫిర్యాదులు..అధికారిపై చర్యలు!

డిండి మండలానికి బదిలీ.. వెంటనే నల్లగొండకు తిరిగి రావడంపై చర్చ

రాజకీయ జోక్యం ఉందన్న ప్రచారంపై స్పష్టత ఇవ్వాలంటున్న మిల్లర్లు

నల్లగొండ,మన ప్రజాపక్షం:
దేవరకొండ డివిజన్ సివిల్ సప్లైస్ శాఖలో మిల్లర్ల నుంచి డబ్బులు డిమాండ్ చేశారంటూ వచ్చిన ఫిర్యాదులు చర్చనీయాంశంగా మారాయి. డివిజన్‌కు సంబంధించిన ఓ అధికారి సెలవులో ఉన్న సమయంలో మరో సివిల్ సప్లైస్ అధికారి, రిటైర్డ్ విజిలెన్స్ అధికారిగా పేర్కొంటున్న మరో వ్యక్తి కలిసి కొందరు మిల్లర్లను సంప్రదించినట్లు, ఈ సందర్భంగా డబ్బులు డిమాండ్ చేశారంటూ ఫిర్యాదులు వచ్చినట్లు సంబంధిత వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.ఈ వ్యవహారంపై కొందరు మిల్లర్లు ఓ రాజకీయ నాయకుడిని కలిసి తమకు ఎదురైన ఇబ్బందులను వివరించినట్లు సమాచారం. అనంతరం సదరు రాజకీయ నాయకుడు సివిల్ సప్లైస్ శాఖ ఉన్నతాధికారిని ఫోన్ ద్వారా సంప్రదించి విషయం వివరించినట్లు తెలుస్తోంది. ఈ పరిణామాల అనంతరం ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారిపై శాఖాపరంగా చర్యలు తీసుకున్నట్లు సంబంధిత వర్గాలు చెబుతున్నాయి.

డిండి మండలానికి బదిలీ.. వెంటనే నల్లగొండకు ఎలా?

ఈ వ్యవహారం నేపథ్యంలో సదరు అధికారిని డిండి మండలానికి బదిలీ చేసినట్లు తెలుస్తోంది. అయితే బదిలీ ఉత్తర్వులు వెలువడిన వెంటనే ఆయన తిరిగి నల్లగొండలో విధులు నిర్వహించే పరిస్థితి ఎలా ఏర్పడిందన్న అంశం ఇప్పుడు చర్చకు దారితీసింది.బదిలీ నిర్ణయంలో మార్పు ఎందుకు జరిగింది? తిరిగి నల్లగొండలో విధులు నిర్వహించేందుకు ఏ పరిపాలనా కారణాలు ఉన్నాయి? అనే విషయాలపై స్పష్టత అవసరమని పలువురు అభిప్రాయపడుతున్నారు.ఇదే సమయంలో తిరిగి నల్లగొండకు పోస్టింగ్ రావడంలో రాజకీయ జోక్యం ఉందన్న ప్రచారం కూడా వినిపిస్తోంది. అయితే ఈ అంశాన్ని అధికారికంగా ధృవీకరించే సమాచారం ప్రస్తుతం అందుబాటులో లేదు. దీంతో బదిలీ, తిరిగి పోస్టింగ్ వ్యవహారంపై సంబంధిత ఉన్నతాధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

ఫిర్యాదులపై విచారణ జరిగిందా?

మిల్లర్ల నుంచి డబ్బులు డిమాండ్ చేశారంటూ వచ్చిన ఫిర్యాదులపై శాఖాపరంగా విచారణ జరిగిందా? జరిగితే దాని ఫలితం ఏమిటి? ఆరోపణల్లో వాస్తవం ఏ మేరకు ఉందో నిర్ధారించారా? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.ఒకవైపు ఫిర్యాదుల నేపథ్యంలో అధికారిని డిండి మండలానికి బదిలీ చేసినట్లు తెలుస్తుండగా మరోవైపు వెంటనే తిరిగి నల్లగొండలో విధులు నిర్వహించే అవకాశం ఎలా ఏర్పడిందన్నది కూడా స్పష్టత రావాల్సిన అంశంగా మారింది.

ఉన్నతాధికారులు స్పష్టత ఇవ్వాలి

ప్రభుత్వ శాఖల్లో అధికారులపై ఫిర్యాదులు వచ్చినప్పుడు వాటిపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి వాస్తవాలను వెల్లడించడం అవసరం. ఈ వ్యవహారంలో మిల్లర్లు చేసిన ఫిర్యాదులపై ఏం జరిగింది? అధికారిని డిండి మండలానికి ఎందుకు బదిలీ చేశారు? అనంతరం తిరిగి నల్లగొండలో విధులు నిర్వహించే అవకాశం ఎలా వచ్చింది? అనే వివరాలను శాఖ ఉన్నతాధికారులు వెల్లడిస్తే ఈ వ్యవహారంపై నెలకొన్న సందేహాలకు తెరపడే అవకాశం ఉంది.ఆరోపణలు వాస్తవమైతే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలి.ఆరోపణలు నిరాధారమైతే సంబంధిత వాస్తవాలను అధికారికంగా వెల్లడించాలి. అదే సమయంలో బదిలీ, తిరిగి పోస్టింగ్ విషయంలో ఎలాంటి రాజకీయ లేదా ఇతర ప్రభావం లేదని సంబంధిత అధికారులు స్పష్టం చేయాల్సిన అవసరం ఉంది.

ఓట్ల దొంగతనానికి పాల్పడుతున్న ఎన్నికల కమిషన్‌పై చర్యలు తీసుకోవా

ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి

పాలిటెక్నిక్, ఇంజనీరింగ్ కళాశాల,ట్రిపుల్ ఐటీ విద్యాసంస్థ ఏర్పాటు చేయాలి

అచ్చంపేట,మన ప్రజాపక్షం:
విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని, ఎన్నికల వ్యవస్థలో జరుగుతున్న అవకతవకలపై కేంద్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ డిమాండ్ చేశారు.ఏఐఎస్ఎఫ్ (ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్) నాగర్ కర్నూల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో బుధవారం అచ్చంపేట టీఎన్జీవో భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.

ఎన్నికల వ్యవస్థపై తీవ్ర ఆరోపణలు
దేశవ్యాప్తంగా కోట్లాది ఓట్లను తొలగించేందుకు ఎన్నికల వ్యవస్థలో కుట్ర జరుగుతోందని పుట్ట లక్ష్మణ్ ఆరోపించారు. ఎన్నికల సంఘంలోని ఇతర కమిషనర్లు అభ్యంతరాలు వ్యక్తం చేసినప్పటికీ వాటిని పట్టించుకోకుండా ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమన్నారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని, ఎన్నికల వ్యవస్థపై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.

రూ.11 వేల కోట్లకు పైగా విద్యార్థుల బకాయిలు
తెలంగాణలో ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిల సమస్య విద్యారంగాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టిందని అన్నారు. గత ప్రభుత్వ కాలం నుంచి పెండింగ్‌లో ఉన్న సుమారు రూ.7,000 కోట్లతో పాటు అనంతరం పేరుకుపోయిన రూ.4,000 కోట్లకు పైగా బకాయిలు కలిపి మొత్తం రూ.11,000 కోట్లకు పైగా బకాయిలు ఉన్నాయని తెలిపారు.విద్యాశాఖ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్ద ఉన్నప్పటికీ విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వం తగిన స్థాయిలో దృష్టి సారించడం లేదని ఏమర్శించారు. “మాటలు కోటలు దాటుతున్నాయి.కానీ విద్యార్థుల సమస్యల పరిష్కారాలు గడప కూడా దాటడం లేదు” అని ఎద్దేవా చేశారు. పేద, మధ్యతరగతి విద్యార్థుల పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

విద్యాసంస్థలు మూతపడే పరిస్థితి



ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల కారణంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ ఇంజనీరింగ్, డిగ్రీ, జూనియర్ కళాశాలలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్న విద్యాసంస్థలు ఆర్థిక సంక్షోభంలో చిక్కుకోవడంతో అనేక సంస్థలు మూతపడే పరిస్థితి ఏర్పడిందని, అధ్యాపకులు, సిబ్బంది ఉపాధిపై ప్రభావం పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.

జీఓ 7, 8, 9 రద్దు చేయాలి
విద్యార్థులు, విద్యాసంస్థలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్న జీఓ ఎంఎస్ నెం.7, 8, 9లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖకు పూర్తి స్థాయి మంత్రిని తక్షణమే నియమించాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయులు, ఎంఈఓ, డిఈఓ లెక్చరర్ తదితర పోస్టులను భర్తీ చేయాలని కోరారు.రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

హాస్టళ్లలో ఫుడ్ పాయిజనింగ్‌పై చర్యలు తీసుకోవాలి
రాష్ట్రంలోని సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించకపోవడం, తరచూ ఫుడ్ పాయిజనింగ్ ఘటనలు చోటుచేసుకోవడం పట్ల ఏఐఎస్ఎఫ్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది.హాస్టళ్లలో నాణ్యమైన భోజనం, సురక్షితమైన తాగునీరు, పరిశుభ్రమైన వంటశాలలు, సరైన పారిశుద్ధ్య వసతులు కల్పించాలని, విద్యార్థుల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్న కాంట్రాక్టర్లు, సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రతి హాస్టల్‌లో ఆహార నాణ్యతను నిరంతరం తనిఖీ చేసే విధానం ఏర్పాటు చేయాలని కోరారు.

అచ్చంపేటలో ఉన్నత విద్యాసంస్థలు ఏర్పాటు చేయాలి
నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట ప్రాంతంలో విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, ఇంజనీరింగ్ కళాశాలతో పాటు బాసర ట్రిపుల్ ఐటీ తరహా ఉన్నత విద్యాసంస్థ ఏర్పాటు చేయాలని సమావేశంలో తీర్మానించినట్లు నాయకులు తెలిపారు.గ్రామీణ, గిరిజన, పేద విద్యార్థులు ఉన్నత విద్య కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితిని నివారించేందుకు అచ్చంపేట ప్రాంతంలోనే నాణ్యమైన ఉన్నత విద్యా సంస్థలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు విద్యార్థులకు ఇచ్చిన హామీలన్నింటినీ వెంటనే అమలు చేయాలని ఏఐఎస్ఎఫ్ డిమాండ్ చేసింది. విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి కొనసాగిస్తే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని పుట్ట లక్ష్మణ్ హెచ్చరించారు.ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బలుముల ప్రేమ్ కుమార్, నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు నరేష్, అచ్చంపేట నియోజకవర్గ నాయకులు ఫన్నీ చరణ్, శ్రావణ్, ప్రిన్స్ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ జాగృక్త దివాస్ సందర్భంగా విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన

పార్ట్‌టైమ్ జాబ్, ఆన్‌లైన్ షాపింగ్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

డిజిటల్ యుగంలో సైబర్ భద్రతపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

మహబూబ్ నగర్,మన ప్రజాపక్షం
తెలంగాణ రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయల్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న సైబర్ జాగృక్త దివాస్ కార్యక్రమంలో భాగంగా, జిల్లా ఎస్పీ డి.జానకి సూచనల మేరకు సైబర్ జాగృక్త దివాస్ సందర్భంగా మహబూబ్‌నగర్ పట్టణంలోని ఎన్‌టీఆర్ డిగ్రీ కళాశాల (మహిళలు) నందు బుధవారం విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు మరియు సైబర్ క్రైమ్ డీఎస్పీ గిరి కుమార్ పాల్గొని విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డీఎస్పీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో సైబర్ నేరాలు వివిధ రూపాల్లో జరుగుతున్నాయని, ముఖ్యంగా ఆన్‌లైన్ ఫ్రాడ్‌లు, పార్ట్‌టైమ్ జాబ్ మోసాలు, నకిలీ ఉద్యోగాల పేరుతో మోసాలు, ఇన్‌పర్సనేషన్ (వ్యక్తులుగా నటించి మోసాలకు పాల్పడటం), ఫోన్ కాల్స్ మరియు మెసేజ్‌ల ద్వారా మోసాలు వంటి వాటి పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గుర్తు తెలియని వ్యక్తులు పంపే లింక్‌లను క్లిక్ చేయడం,ఓటిపి,పిన్, సీవీవి బ్యాంక్ వివరాలు, పాస్‌వర్డ్‌లు వంటి వ్యక్తిగత సమాచారాన్ని ఇతరులతో పంచుకోవడం చేయకూడదని తెలిపారు.సైబర్ క్రైమ్ డీఎస్పీ గిరి కుమార్ మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లు ప్రజలను నమ్మించి వారి బ్యాంకు ఖాతాల నుంచి డబ్బులు దోచుకునేందుకు కొత్త కొత్త పద్ధతులను ఉపయోగిస్తున్నారని వివరించారు. ముఖ్యంగా ఆన్‌లైన్ షాపింగ్ ఫ్రాడ్‌లు, ఇన్‌పర్సనేషన్ మోసాలు, పార్ట్‌టైమ్ జాబ్ ఫ్రాడ్‌లు మరియు ఇతర ఆన్‌లైన్ మోసాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సైబర్ మోసానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించాలని సూచించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివిధ రకాల సైబర్ నేరాలు, వాటి విధానాలు, మోసాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అనంతరం సైబర్ నేరాలపై అవగాహన కల్పించే పోస్టర్లను ప్రదర్శిస్తూ విద్యార్థులకు అవగాహన కల్పించారు.అనంతరం విద్యార్థులతో సైబర్ నేరాల నివారణకు సంబంధించిన ప్రతిజ్ఞ చేయించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండడంతో పాటు, తమ కుటుంబ సభ్యులు, స్నేహితులు మరియు సమాజంలోని ఇతరులకు కూడా సైబర్ భద్రతపై అవగాహన కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రావణ్ కుమార్, కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, సైబర్ క్రైమ్ సిబ్బంది పాల్గొన్నారు. సుమారు 300 మంది కళాశాల విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొని సైబర్ నేరాల నివారణకు సంబంధించిన అవగాహనను పొందారు.“అప్రమత్తతే సైబర్ నేరాల నుంచి రక్షణ – మోసానికి గురైతే వెంటనే 1930కి ఫిర్యాదు చేయండి” అని పోలీసు అధికారులు విద్యార్థులకు సూచించారు.



ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సైబర్ సెక్యూరిటీ అవగాహన సదస్సు

ప్రతి పౌరుని రక్షణ, భద్రత పోలీసు బాధ్యత

విద్యార్థులు సైబర్ వారియర్లుగా మారి సమాజాన్ని చైతన్యపరచాలి

అవగాహన లోపం, అత్యాశతోనే సైబర్ మోసాలు

సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ

సూర్యాపేట,మన ప్రజాపక్షం:
సూర్యాపేట జిల్లాలో ప్రతి బుధవారం నిర్వహిస్తున్న సైబర్ జాగ్రత్త దినోత్సవం లో భాగంగా సూర్యాపేట పోలీసుల ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలో గల ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సైబర్ మోసాల నివారణ, సైబర్ సెక్యూరిటీపై గురువారం రోజున అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా సైబర్ నేరాల నివారణకు సంబంధించిన అవగాహన పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నరసింహ మాట్లాడుతూ ప్రతి పౌరుడి భద్రత, రక్షణే పోలీసుల ముఖ్య విధి అని తెలిపినారు, పౌరుల రక్షణలో అనుక్షణం పని చేస్తున్నాము అన్నారు. సమాజంలో జరిగే ఆర్థిక నేరాలు నేరాలు, దొంగతనాల్లో ప్రస్తుతం సైబర్ మోసాలే అత్యధికంగా 80 శాతం నమోదవుతున్నాయని అన్నారు. ప్రజల అత్యాశ, అవగాహన లోపాన్ని ఆయుధంగా చేసుకున్న సైబర్ మోసగాళ్ళు సుదూర ప్రాంతాల్లో ఉండి ఆర్థిక నష్టాన్ని కలిగిస్తున్నారు. నిరుపేదలు, పండ్లు, కూరగాయలు అమ్మేవారు, టిఫిన్ బండ్లు, చిన్నపాటి దుకాణాలు నడుపుకునే



వారి పేర్లతో నకిలీ, అద్దె బ్యాంక్ ఖాతాలను తెరిచి, పెద్ద మొత్తంలో లావాదేవీల కోసం కరెంట్ ఖాతాలను కూడా కొనుగోలు చేస్తున్నారు అన్నారు. ఒక ఆరాటంలో ఉండి బ్యాంక్ కథలు ఆపరేట్ చేస్తూ, మరో ప్రాంతంలో డబ్బులు విత్ డ్రా చేస్తుండటం వల్ల వారిని గుర్తించడం కష్టమవుతోంది. గతంలో భౌతిక దొంగతనాలకు సంబంధించి ఆధారాలు లభించేవని, కానీ ప్రస్తుత సైబర్ మోసాల్లో ఆధారాలు దొరకని అన్నారు. ఏ బ్యాంకు అధికారులు గానీ, దర్యాప్తు/పోలీసు సంస్థలు గానీ ఫోన్ చేసి వ్యక్తిగత వివరాలు, బ్యాంక్ ఖాతా వివరాలు అడగరని, డిజిటల్ అరెస్ట్ చేస్తామని చెప్పే మాటలను అస్సలు నమ్మవద్దని స్పష్టం చేశారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఆన్‌లైన్ ట్రేడింగ్, ఆన్‌లైన్ పెట్టుబడులు పెట్టేటప్పుడు లేదా అపరిచిత వ్యక్తులతో లావాదేవీలు జరిపేటప్పుడు ఒక్క నిమిషం ఆగి ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కోరారు. విద్యార్థులు సైబర్ మోసాల పట్ల అవగాహన పెంచుకుని వారియర్లుగా మారాలని, తమ



తల్లిదండ్రులను, సమాజాన్ని చైతన్యవంతం చేయాలని పిలుపునిచ్చారు.

రాగింగ్ విష సంస్కృతి - కఠిన చర్యలు తప్పవు
కళాశాలల్లో రాగింగ్ అనేది విష సంస్కృతి అని, తోటి విద్యార్థులను ఇబ్బందులకు గురి చేయడం తీవ్రమైన నేరమని ఎస్పీ హెచ్చరించారు. రాగింగ్‌కు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు కళాశాల నుండి టర్మినేట్ చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. విద్యార్థులు లక్ష్యంతో, ఏకాగ్రతతో చదువుకుని ఉన్నత స్థానాలకు చేరాలని, తల్లిదండ్రుల కలలను, గురువుల ఆశయాలను నెరవేర్చాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా మెడికల్ వైద్యాధికారి వెంకట్రాములు, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ మాలతి, మెడికల్ సూపరింటెండెంట్ శ్రవణ్ కుమార్, స్థానిక డిఎస్పీ ప్రసన్న కుమార్, పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామా రావు, స్థానిక ఎస్సైలు యాదవేందర్ రెడ్డి, అజయ్ కుమార్, షీ టీమ్ ఎస్సై నీలిమ, పోలీసు కళాబృందం మరియు కళాశాల వైద్య ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, పాల్గొన్నారు.



దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల ప్రారంభం

శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయంలో ఘనంగా గణపతి,గుంజ పూజలు

జనగామ, మన ప్రజాపక్షం:
జనగామ పట్టణంలోని గుండ్లగడ్డ కిష్టబావి శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయంలో ప్రతి సంవత్సరం ఎంతో వైభవంగా నిర్వహించే శ్రీ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఈ సంవత్సరం కూడా అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా బుధవారం ఉదయం 7:00 గంటలకు అమ్మవారి దివ్య ఆశీస్సులతో గురువులు శ్రీ కృష్ణమాచార్యుల పర్యవేక్షణలో గణపతి పూజ మరియు గుంజ (కర్ర) పూజ కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహించారు. ?ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు గుదినియ త్రియంబకేష్, కోయల్ కార్ శేషు విరాట్ జీ, ఆకుల నరేష్, సిరిమల్లె అనిల్, చెల్లోజు నవీన్ చారి, కొత్తపల్లి సత్తయ్య, గోగికార్ రేణుక బాయి, గుదినీయ వైష్ణవి, కోయల్ కార్ లలితాదేవి, సమన్య, చిదాన్వి శ్రీ, సోమాన్ష, స్నిగ్ధశ్రీలతో పాటు వార్డు ప్రముఖులు, ఆలయ కమిటీ సభ్యులు మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

అబ్దుల్ నగరంలో వీధి దీపం లేక అంధకారం

బొడ్డెమ్మ పాటలకూ ఆటంకం - మహిళల ఆవేదన




జనగామ, మన ప్రజాపక్షం:
జనగామ జిల్లా తరిగొప్పుల మండలం అబ్దుల్ నగరం గ్రామంలో ప్రధాన రహదారి అయిన తరిగొప్పుల – హనుమకొండ మార్గంలో రాముని సత్తయ్య కిరాణం దుకాణం వద్ద వీధి దీపం లేకపోవడంతో గ్రామం చీకటిలో మగ్గుతోంది. బతుకమ్మ పండుగ సందర్భంగా ఆడపిల్లలు బొడ్డెమ్మ పాటలు పాడుకుంటూ ఆడుకునే సమయంలో చీకటి కారణంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళల్లో ప్రయాణికులు, చిన్నారులు భయంతో రోడ్డుపై నడవలేని పరిస్థితి నెలకొంది. ఎన్నిసార్లు అధికారులకు, సర్పంచ్ కు చెప్పినా పట్టించుకోవడం లేదని గ్రామస్తులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే వీధి దీపాన్ని ఏర్పాటు చేయాలని గ్రామ మహిళలు డిమాండ్ చేస్తున్నారు.



సుందర జనగామ లక్ష్యంగా సంజయ్‌నగర్ మోడల్ మార్కెట్

తొలిరోజే 35 దరఖాస్తులు
జనగామ, మన ప్రజాపక్షం:జనగామ పట్టణాన్ని సుందరంగా, పరిశుభ్రంగా, ట్రాఫిక్ రహితంగా తీర్చిదిద్దే లక్ష్యంతో జనగామ మున్సిపాలిటీ సుమారు 7 కోట్ల వ్యయంతో నిర్మించిన సంజయ్‌నగర్ మోడల్ మార్కెట్‌కు వీధి వ్యాపారుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. రోడ్లు, ఫుట్‌పాత్‌లపై వ్యాపారాలు నిర్వహించడం వల్ల ప్రజలకు, వాహనదారులకు ఎదురవుతున్న ఇబ్బందులను తొలగిస్తూ, వ్యాపారుల జీవనోపాధికి భంగం వాటిల్లకుండా మెరుగైన ప్రత్యామ్నాయ స్థలాన్ని కల్పించడమే ఈ ప్రాజెక్ట్ ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు.?మున్సిపాలిటీ పరిధిలో ఇప్పటివరకు 165 మంది వీధి వ్యాపారులను అధికారులు గుర్తించగా, వారందరికీ మోడల్ మార్కెట్‌లో క్రమబద్ధమైన స్థలాలు కేటాయించేందుకు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా 07-10-2026న ప్రారంభమైన దరఖాస్తుల స్వీకరణకు తొలిరోజే 35 మంది వ్యాపారులు ముందుకు వచ్చి దరఖాస్తులు సమర్పించారు. మార్కెట్ తరలింపు ప్రక్రియకు వీధి వ్యాపారుల నుంచి లభిస్తున్న ఈ సానుకూల స్పందన పట్ల మున్సిపల్ అధికారులు సంతోషం వ్యక్తం చేశారు. ?ఈ నూతన మోడల్ మార్కెట్‌లో కూరగాయల వ్యాపారులకు 50 షాపులు, నాన్-వెజ్ వ్యాపారులకు 65 షాపులతో పాటు విద్యుత్, తాగునీరు, పారిశుధ్యం వంటి అన్ని రకాల మౌలిక వసతులను సమకూర్చారు. వ్యాపారులకు సౌకర్యవంతమైన వాతావరణం, ప్రజలకు ఇబ్బందులు లేని రహదారులు అందించడమే తమ లక్ష్యమని మున్సిపల్ కమిషనర్ రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. అర్హులైన వీధి వ్యాపారులందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని, చివరి తేదీ 10-10-2026 లోపు దరఖాస్తు చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో నవంబర్ 1 నుండి గర్భాలయ ప్రవేశంపై నూతన నిబంధనలు



జనగామ, మన ప్రజాపక్షం:
జనగామ పట్టణంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో భక్తుల సౌకర్యార్థం, ఆలయ పవిత్రతను కాపాడేందుకు గాను నవంబర్ 1, 2026 నుండి నూతన నిబంధనలు అమలు చేయనున్నట్లు దేవస్థాన కమిటీ ఒక ప్రకటనలో తెలిపారు.శ్రీ స్వామివారి గర్భాలయంలో అభిషేకం చేయుటకు, అలాగే రోజువారీగా గర్భాలయ దర్శనం కోసం ప్రవేశించే భక్తులందరూ తప్పనిసరిగా సాంప్రదాయ వస్త్రధారణ నిబంధనలను పాటించాలని స్పష్టం చేశారు. ఈ నూతన నిబంధనల ప్రకారం గర్భాలయంలోకి ప్రవేశించే పురుషులు తప్పనిసరిగా ధోతి-కండువా లేదా లుంగీ ధరించి మాత్రమే రావాల్సి ఉంటుంది. అలాగే మహిళలు చీర లేదా పంజాబీ డ్రెస్ ధరించాలని, తల వెంట్రుకలను విరబోసుకోకుండా తల ముడుచుకొని లేదా జడ అల్లుకొని వచ్చిన వారికి మాత్రమే గర్భాలయంలోకి ప్రవేశం కల్పించబడుతుందని తెలిపారు.దేవస్థాన పవిత్రతను కాపాడుతూ, ఈ నియమ నిబంధనలను భక్తులందరూ తప్పనిసరిగా పాటించి ఆలయ యాజమాన్యానికి సహకరించాలని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థాన ప్రతినిధులు కోరారు.



పేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ అండ

63 మంది లబ్ధిదారులకు చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే పల్లా

జనగామ, మన ప్రజాపక్షం:జనగామ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధ వారం సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జనగామ నియోజకవర్గానికి లబ్ధి దారులకు ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి చెక్కులు అందజేశారు.ఇందులో భాగంగా జనగామ టౌన్ 12, రూరల్ 4, బచ్చన్నపేట 12, నర్మెట 5, తరిగొప్పుల 6 కలిపి 39 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందచేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనారోగ్యంతో చికిత్స పొందుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ఆర్థికంగా అండగా నిలుస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ముఖ్యమంత్రి సహాయ నిధి సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.




చంద్రవాగుకు అడ్డుకట్ట... వేరుశనగ రైతుల ఆందోళన

యామల్లమ్మ చెరువుకు నీటిని మళ్లించడంతో తమ పంటలకు నీరందడం లేదని ఆవేదన

బల్మూరు,మన ప్రజాపక్షం:
బల్మూరు మండలం బాణాల గ్రామంలో ప్రవహిస్తున్న చంద్రవాగు నీటిపై ఆధారపడి వేరుశనగ సాగు చేసిన రైతులు నీరు అందక ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని యామల్లమ్మ చెరువులో నీటిమట్టం తగ్గిపోవడంతో వరి పంట సాగు కోసం చెరువును నమ్ముకున్న రైతులు చంద్రవాగుకు అడ్డుకట్ట వేసి నీటిని చెరువులోకి మళ్లించారని తెలిపారు. దీంతో వాగు నీటిపై ఆధారపడి వేరుశనగ సాగు చేస్తున్న రైతులకు నీరు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామంలో బోర్లు లేక చంద్రవాగునే నమ్ముకుని వేరుశనగ పంట సాగు చేస్తున్న రైతుల పరిస్థితిని అధికారులు వెంటనే పరిశీలించాలని రైతులు కోరారు. చంద్రవాగుపై ఆధారపడి పరిసర ప్రాంతాల్లో వేలాది మంది రైతులు పంటలు సాగు చేస్తున్నందున, వాగు నీటిని చెరువు రైతులు, వేరుశనగ రైతులు సమానంగా వినియోగించుకునేలా అధికారులు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. చంద్రవాగుపై వేసిన అడ్డుకట్టను పరిశీలించి, పంటలకు నీరు అందేలా తక్షణ చర్యలు తీసుకోవడంతో పాటు భవిష్యత్తులో నీటి సమస్య తలెత్తకుండా శాశ్వత పరిష్కారం చూపాలని ఉన్నతాధికారులను రైతులు కోరారు.

ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించే బాధ్యత పట్టభద్రులదే..!

బీఆర్ఎస్ హయాంలో 1.60 లక్షల ఉద్యోగాలు భర్తీ చేశాం
ప్రస్తుత ప్రభుత్వం 12 వేల ఉద్యోగాలే ఇచ్చింది
మెగా డీఎస్సీ పేరుతో పాత నోటిఫికేషన్‌నే మార్చారు
46 పోస్టుల భర్తీకే అనుమతి.. మిగిలిన ఖాళీల సంగతేంటి?
ఉస్మానియాకు రూ.1,000 కోట్ల హామీ.. నిధులు ఎక్కడ?
మూడేళ్లుగా విశ్వవిద్యాలయాల్లో ఉద్యోగాల భర్తీ లేదు
బీఆర్ఎస్ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటాం
యువతకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నిలబెట్టుకోవాలి
-జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి




జనగామ, మన ప్రజాపక్షం:
ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు మరియు విద్యావంతుల సమస్యలపై గళమెత్తేందుకు పట్టభద్రులందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం జనగామ జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓటర్ల నమోదు ప్రత్యేక సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించే బాధ్యత ప్రధానంగా విద్యావంతులు, పట్టభద్రులపైనే ఉందని ఆయన స్పష్టం చేశారు.?ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ఓటర్ల నమోదు ప్రక్రియను ప్రణాళికాబద్ధంగా మరియు పకడ్బందీగా నిర్వహించాలని నాయకులకు సూచించారు. గతంలో ప్రతి నియోజకవర్గంలో 10 వేల నుండి 15 వేల వరకు గ్రాడ్యుయేట్ ఓట్లు నమోదయ్యాయని, ఆ వివరాలను ఇప్పటికే నియోజకవర్గ ఇన్‌ఛార్జీలకు అందించామని తెలిపారు. ప్రతి గ్రామానికి కనీసం ఒకరిని, ప్రతి 100 మంది ఓటర్లకు ఒకరిని మరియు పట్టణాల్లో ప్రతి 10 వార్డులకు ఒకరిని ఇన్‌ఛార్జీగా నియమించి ఈ ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. ఉపాధ్యాయులు, లెక్చరర్లు, వైద్యులు (ఐఎంఏ), మరియు న్యాయవాదుల (బార్ అసోసియేషన్) నమోదు కోసం ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేసి సమన్వయం చేయాలని ఆదేశించారు.2023 నవంబర్ 1 నాటికి మూడేళ్ల డిగ్రీ, డిప్లొమా లేదా పాలిటెక్నిక్ పూర్తి చేసిన ప్రతి ఒక్కరూ ఫోన్ ద్వారా ఆన్‌లైన్‌లో కేవలం నాలుగు దశల్లో సులువుగా దరఖాస్తు చేసుకోవచ్చని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తిన పల్లా రాజేశ్వర్‌రెడ్డి, నిరుద్యోగులను మరియు రైతులను ప్రభుత్వం మోసం చేసిందని ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో 1.60 లక్షల ఉద్యోగాలను భర్తీ చేశామని, పోలీస్ శాఖలోనే 60 వేల ఉద్యోగాలు ఇచ్చామని గుర్తుచేశారు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త నోటిఫికేషన్లు ఇవ్వకుండా, పాత నోటిఫికేషన్లనే మారుస్తూ మెగా డీఎస్సీ పేరుతో కాలయాపన చేస్తోందని, ఇప్పటివరకు కేవలం 12 వేల ఉద్యోగాలు మాత్రమే ఇచ్చామని అసెంబ్లీలో ఒప్పుకుందని మండిపడ్డారు.యూనివర్సిటీల్లో వేలాది ఖాళీలు ఉంటే కేవలం 46 పోస్టులకే అనుమతి ఇచ్చారని, ఉస్మానియాకు రూ.1,000 కోట్ల నిధుల హామీ నీటిమూటగా మారిందని విమర్శించారు. +ూ 46, +ూ 29 సమస్యలపై ఉద్యోగార్థుల తరఫున కోర్టుల వరకు వెళ్లి బీఆర్ఎస్ పోరాడిందని తెలిపారు. ?మరోవైపు రాష్ట్రంలో రైతులు విద్యుత్, సాగునీరు, ఎరువుల కొరతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, రైతుబంధు, రైతుభీమా సరిగా అందక నష్టపోతున్నారని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే రెండు నెలల్లో ప్రజలపై రూ.5,200 కోట్ల విద్యుత్ ఛార్జీల భారం మోపేందుకు ప్రభుత్వం సిద్ధమైందని విమర్శించారు. బీఆర్ఎస్ జెండాతో గెలిచిన కొందరు నాయకులు సొంత పార్టీ సర్పంచులను, కార్యకర్తలను వేధింపులకు గురిచేయడం సరికాదన్నారు. ఆర్టీసీ కార్మికులను అధికార పార్టీ నాయకులు బెదిరింపులకు గురిచేస్తున్నారని, కార్మికులకు మరియు పార్టీ కార్యకర్తలకు బీఆర్ఎస్ ఎల్లప్పుడూ కొండంత అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పట్టభద్రుల నమోదు నుండి ఎన్నికల వరకు ప్రతి ఒక్కరూ సమష్టిగా పనిచేసి, ప్రభుత్వ వైఫల్యాలపై ప్రశ్నించే గొంతుకగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు.

దశల వారిగా అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

ఇండ్ల మంజూరులో దళారులను ఆశ్రయించవద్దు
175 మందికి ఇండ్ల మంజూరు పత్రాలు అందించిన ఎమ్మెల్యే పవార్ రామారావ్ పటేల్

బైంసా,మన ప్రజాపక్షం:
దశలవారీగా అర్హులందరికీ ఇండ్లు మంజూరు చేయిస్తానని, ఇండ్ల మంజూరు కాని వారు ఆందోళన చెందవద్దని ఎమ్మెల్యే పవార్ రామారావ్ పటేల్ సూచించారు. బుధవారం బైంసా ఎంపీడీవో కార్యాలయంలో ఆయా గ్రామాలకు చెందిన 175 మందికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అందించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇప్పటివరకు మండలంలో పెద్ద మొత్తంలో ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని, రెండు సంవత్సరాల్లో అర్హులందరికీ ఇల్లు ఇస్తామని చెప్పారు. గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో బైంసా మండలంలో తిమ్మాపూర్, హంపోలి, దేగాం గ్రామాలకు 150 వరకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయించారని, వాటి వ్యవస్థ అధ్వానంగా ఉందన్నారు. 10 సంవత్సరాల్లో పాలకుల నిర్లక్ష్యం వల్ల పేదవాళ్లకు డబుల్ బెడ్రూమ్ ఇల్లు మంజూరు కాలేదన్నారు. తన హాయంలో ఇందిరమ్మ ద్వారా పెద్ద మొత్తంలో ఇండ్లు మంజూరు కావడం సంతోషంగా ఉందన్నారు.ఇందిరమ్మ లబ్ధిదారులు ఎవ్వరికీ డబ్బులు ఇవ్వవద్దు అన్నారు.ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు ఎవరికి డబ్బులు ఇవ్వవద్దని, దళారులను ఆశ్రయించవద్దని ఎమ్మెల్యే పవార్ రామారావ్ పటేల్ సూచించారు. పేదవాడికి ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలు ఇస్తే, కొందరు మాయ మాటలు చెప్పి వారి దగ్గర నుండి డబ్బులు వసూలు చేయడం సరికాదన్నారు. ఎవరికీ డబ్బులు ఇవ్వవద్దని, దళారుల బారిన పడి మోసపోవద్దన్నారు. అర్హులందరికి ఇండ్లు ఇప్పిస్తానన్నారు. నియోజకవర్గానికి



పెద్ద మొత్తంలో ఇండ్లు మంజూరు చేయించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, ఇంచార్జ్ మంత్రికి ఆయన కృతజ్ఞతలు చెప్పారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనందరావు పటేల్, పిఏసిఎస్ చైర్మన్ దేవేందర్ రెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షులు పండిత్ రావు పటేల్, ఆయా గ్రామాల సర్పంచ్ లు, నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

పుట్టింటి కుమ్మరింట..అమ్మ తేజం

తొలుత పుట్టింటి నుంచే పోలేరమ్మ దర్శనం
కుమ్మరి ఇంట కొలువుదీరిన మహిమాన్విత ప్రతిమ
పట్టువస్త్రాలతో అమ్మవారి అలంకరణ.. దర్శనానికి పోటెత్తిన భక్తజనం

పొదలకూరు,మన ప్రజాపక్షం:
తొలుత పుట్టింటి నుంచి దర్శనమిచ్చింది. పుట్టింటి మమకారంతో భక్తులను అనుగ్రహించింది.శతాబ్దాల నాటి సంప్రదాయానికి ప్రతీకగా పొదలకూరు గ్రామదేవత శ్రీ పోలేరమ్మ తల్లి పుట్టినిల్లు అయిన నరసారెడ్డి కాలనీలోని కుమ్మరి ఇంట బుధవారం రాత్రి కొలువుదీరింది. అమ్మవారి ప్రతిమను తొలుత పుట్టింట్లోనే దర్శించుకునే అవకాశం లభించడంతో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.నరసారెడ్డి కాలనీలోని దేవరకొండ చెంచు రామయ్య అనే కుమ్మరి ఇంట అమ్మవారి మహిమాన్విత ప్రతిమను సంప్రదాయబద్ధంగా తయారు చేశారు. ప్రతిమ తయారీ పూర్తయిన అనంతరం బుధవారం రాత్రి 8:45 గంటల సమయంలో భక్తుల దర్శనార్థం కొలువుదీర్చారు. అమ్మవారి ప్రతిమను చూసేందుకు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు తరలిరావడంతో ఆ ప్రాంతమంతా ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.

పట్టువస్త్రాలతో పుట్టింటి అలంకరణ


పోలేరమ్మ తల్లి పుట్టింటి సంప్రదాయంలో భాగంగా పెద్దకాపు మందా రామిరెడ్డి కుటుంబ సభ్యులు అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఆ పట్టువస్త్రాలతో అమ్మవారిని అలంకరించగా పుష్పమాలలు, ఆభరణాలతో అమ్మవారు అపూర్వ తేజంతో విరాజిల్లారు. పచ్చని చీరలో, పూలమాలలతో అలంకరించిన అమ్మవారి దివ్యరూపం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.అమ్మవారి ప్రతిమను తయారు చేసిన వెంటనే పుట్టింట్లో దర్శించుకుంటే ఏడాది పొడవునా శుభం కలుగుతుందని, అమ్మవారి కృపతో కుటుంబాల్లో సుఖసంతోషాలు వెల్లివిరుస్తాయని భక్తుల విశ్వాసం. దీంతో అమ్మవారి దర్శనం కోసం రాత్రి వేళలోనూ భక్తులు బారులు తీరారు. కొబ్బరికాయలు, పూలు సమర్పించి భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకున్నారు.

కుమ్మరింట్లో ప్రత్యేక ఆనవాయితీ

పోలేరమ్మ తల్లి పుట్టినిల్లు అయిన కుమ్మరి ఇంట్లో అమ్మవారిని కొలువుదీర్చే సమయంలో ప్రత్యేకమైన ఆనవాయితీని పాటిస్తారు. పుట్టింట్లో కొలువుదీరిన అమ్మవారికి కళ్లు, బుగ్గచుక్క పెట్టకపోవడం సంప్రదాయంగా వస్తోంది. ఈ ఆచారం వెనుక తరతరాలుగా వస్తున్న విశ్వాసం ఉందని స్థానికులు చెబుతున్నారు.పుట్టింట్లో అమ్మవారి దర్శనం అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారిని పల్లకిలో కొలువుదీర్చి మేళతాళాలు, భక్తుల జయజయధ్వానాల మధ్య ఊరేగింపుగా నెల్లూరు రోడ్డులోని శ్రీ పోలేరమ్మ మాన్యానికి తీసుకెళ్లారు.

అమ్మను చూసేందుకు భక్తుల పరవశం

పుట్టింటి నుంచి తొలిసారి దర్శనమిచ్చిన పోలేరమ్మ తల్లి దివ్యరూపాన్ని చూసి భక్తులు పరవశించారు.“అమ్మ పుట్టింటి దర్శనం చేసుకున్నాం.. ఇక అమ్మవారి ఆశీస్సులతో మా ఇళ్లలో అంతా మంచే జరగాలి” అంటూ భక్తులు భక్తిభావంతో మొక్కులు



చెల్లించుకున్నారు.దశాబ్దాల అనంతరం వైభవంగా జరుగుతున్న పోలేరమ్మ జాతరలో భాగంగా పుట్టింటి కుమ్మరింట్లో అమ్మవారి దర్శనం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పుట్టింటి నుంచి బయలుదేరిన అమ్మ.. ఊరంతా తిరిగి భక్తులను కటాక్షించేందుకు తరలివెళ్లిన దృశ్యం జాతర వైభవానికి ప్రతీకగా నిలిచింది.“పుట్టింటి కుమ్మరింట.. అమ్మ కొలువుదీరి.. భక్తుల గుండెల్లో భక్తితేజం నింపింది” అన్నట్టుగా ఈ అపురూప ఘట్టం భక్తుల మదిలో చిరస్థాయిగా నిలిచిపోయింది.

పశువుల గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం ఏర్పాటు

ఉప్పునుంతల,మన ప్రజాపక్షం:ఉప్పునుంతల మండలం కొరిటికల్ గ్రామంలో నాగర్ కర్నూల్ జిల్లా పశు సంవర్ధక శాఖ మరియు పశుగణాభివృద్ధి సంస్థ అద్వర్యంలో పశువుల గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం ఏర్పాటు చేయడమైనది. ఈ యొక్క కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ జగదాంబ మరియు ఉప సర్పంచ్ హరీష్ ప్రారంబించారు.ఈ శిబిరంలో నాగర్ కర్నూల్ జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి జ్ఞాన శేఖర్ పాడి రైతులని ఉద్దేశించి మాట్లాడుతూ వీబీజి రామ్ జి పథకంలో జాబ్ కార్డ్ ఉన్నవారు పశువుల షెడ్ మరియు గొర్రెల మేకల షెడ్, పౌల్ట్రీ షెడ్ అజోలా పిట్ కట్టుకోడానికి ప్రభుత్వం ఆర్థిక సహకారం ఉందని తెలిపారు.అదేవిధంగా కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా తక్కువ వడ్డీరేటుతో పాడి పశువుల పశుగ్రాస కొనుగోలు దాణా కొనుగోలు కోసం బ్యాంకు నుండి ఆర్థిక సహకారం పొందొచ్చని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో అచంపేట సహాయ సంచాలకులు రవి, ఉప్పునుంతల మండల పశువైద్యులు డా.ప్రవీణ్ కుమార్, డా.రంజిత్,జెవీఓ మహేష్, గోపాలమిత్ర సూపర్వైజర్ మురళీధర్ రెడ్డి,గోపాల మిత్రులు అంజయ్య,శ్రీనివాసులు,తిరుపతయ్య,గ్రామా పెద్దలు రమేష్ రెడ్డి, దాసు మరియు గ్రామ పాడిరైతులు పాల్గొన్నారు.

